12

# విశ్వాసము యొక్క బలమైన గొప్ప శక్తి

## (12:1-40)

పాత నిబంధన కాలమునకు సంబంధించిన దేవుని గొప్ప సేవకులను గురించి ఆలోచన చేసియుంటున్నప్పుడు (అధ్యాయం 11), రచయిత ప్రస్తుత కాలములో హెబ్రీయులు అనుసరిస్తున్న విధానము వైపు తన దృష్టిమరల్చడము జరుగుతూ ఉంది. జయాపజయాలు, అగ్నివంటి శ్రమలు మరియు బాధల గుండా విశ్వాసము ద్వారా నడుచుకొనిన వారి నుండి ధైర్యమును పొందియుండవలసియున్నదని హెబ్రీయులను హెచ్చరించుచున్నాడు. క్రైస్తవ జీవితమనేది విశ్వాస ప్రయాణమేగాకుండా, పరుగెత్తి సాధించవలసిన ఒక పందెపు రంగముగా కూడా, ఇక్కడ వర్ణించబడియున్నది. గతములోని విశ్వాస విజయులైన నాయకులు మరియు నాయకురాండ్రులైన వారికి జీవితములో విశ్వాసముతో కూడిన సహనము అనేది ప్రధానమైన వ్యక్తిత్వ గుణలక్షణముగా ఉంది, మరియు అదే విధమైన నాణ్యతగల గుణలక్షణము క్రైస్తవ యుగములోని విశ్వాసుల ద్వారా ప్రదర్శించబడినది. మన దృష్టి క్రీస్తు మీద మరియు ఆయన సహించిన దానియంతటిమీదను ఉన్నది.

### క్రీస్తు, మన విశ్వాసము యొక్క సంపూర్ణుడు (హెబ్రీయులకు 12:1-3)

**[1]ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున [2]మనము కూడ ప్రతిభారమును, సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు. [3]మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.**

**వచనము 1.** ఈ **పందెపు** రంగములో నిత్యత్వానికి సంబంధించిన పరిస్థితుల ప్రభావము ఎంతో ఉంటుంది, అయినప్పటికి మనలను ఆటంకపరచు దేనిని మనము విడిచిపెట్టిపోకూడదు. ఎంతో కొంత మన "అనుభవమును"బట్టి మనము రక్షింపబడియున్నామనే ఆలోచనా శక్తికన్నా లేక ఉద్రేకముకన్నా విశ్వాసపు పందెము ఎంతో ఎక్కువైనది. జీవితము యొక్క పనిగా అది ఉన్నదని, ఇక్కడ కృషితో కూడిన బలమైన పరుగు పందెముగా[1] వివరించబడియున్నది. క్రైస్తవ పరుగు పందెము అద్భుతమైనదిగా ఉన్నప్పటికిని, కొన్ని సమయాలలో దానిని పట్టుదలతో కొనసాగించుట కష్ట సాధ్యముగా ఉంటుంది.

ఆంగ్లములో therefore (*toigaroun*) అనే పదము ఒకటవ వచనములో తెలియపరిచేదేమిటంటే, ఇంతకు ముందు వివరించబడిన విశ్వాస విజయులైన మనుష్యులకు సంబంధించిన అనేక వృత్తాంతముల మీద ఆధారపడి ఒక ముగింపును ఈ భాగము చిత్రీకరణము చేసి మనకు అందిస్తున్నది.

**సాక్షి సమూహము** అను మాట, *martus* అను పదమునుండి వచ్చియున్నది, అది ఇంగ్లీషులో "martyr" పదమైయున్నది. *Martus* అను మాట క్రొత్త నిబంధనలో విశ్వాసము కొరకు ఎవరైతే చనిపోయారో ఆ వ్యక్తిని గూర్చి తెలియజేయు అర్థాన్ని ఇచ్చుట లేదు; ఏది ఏమైనప్పటికి, కొందరు ఆలోచిస్తున్నట్లుగా, ఆ పదము ఆ విధముగానే వాడుటకు ఆరంభించబడినది, మరియు అట్టి అర్థమునే మూడవ శతాబ్దములో[2] వాడడము జరిగినది. మత విశ్వాసమునుబట్టి హతసాక్షులగుట అనే ఆలోచన, విశ్వాసము కొరకు మరణించడానికి సిద్ధపడిన మొట్టమొదటి శిష్యుని వృత్తాంతమునుండి సులువుగా గ్రహించబడియున్నది: "నీ *సాక్షియైన* (*martus*) సైఫను రక్తము చిందించబడినప్పుడు ..." అనే వచన భాగమైన అపొస్తలుల కార్యములు 22:20 మరలా జ్ఞాపకముచేయుచున్నది (వత్తి పలికినది చేర్చబడినది). ప్రకటన 2:13లోని "అంతిపను గురించి వివరణలో, 'నా సాక్షియైన' (*martus*), నాకు నమ్మకమైనవాడు, మీ మధ్య చంపబడినవాడు" అని వివరించబడినది (నొక్కి చెప్పినది చేర్చబడినది). "సాక్షి" అనేదానికి హత్తసాక్షి అనే భావం ఉన్నటయితే ఇలాంటి పద ప్రయోగం అక్కరలేనిది. ప్రకటన 17:6లోని "క్రీస్తు యొక్క సాక్షుల రక్తము" (వత్తి పలికినది చేర్చబడినది) అను మాటల సమూదాయములో "*martus*"ను ఉపయోగిస్తున్నది. KJV బైబిలు "హత సాక్షులు" అని అనువాదించిన దానికి తరువాత అర్థాని అన్వయింపచేస్తుంది.

*Martus* అను పదము "ప్రేక్షకుడు" అను అర్థాన్ని ఎన్నడును క్రొత్త నిబంధనలో[3] వినియోగించడము జరగలేదు, "రంగభూమిలోని ప్రేక్షకులను గురించిన ఆలోచనను తొలగించుట అసాధ్యము."[4] 11వ అధ్యాయములోని విశ్వాసము గల వ్యక్తులను ప్రేక్షకులుగా చూచుట, పందెములో పరుగెత్తుచున్నా వారిని కేకవేసి ప్రోత్సాహించుటను తెలియజేస్తుంది, అయితే వ్యక్తిగతముగా మాట్లాడుటను గురించిన ఆలోచన ఈ వాక్య భాగములో ఉద్దేశించబడలేదు. అక్కడ నిలిచియున్న వారు ఏ కేకలు వేయడములేదు; ప్రాముఖ్యముగా, అక్కడ మాదిరికరమైన విశ్వాసుల సాక్ష్యము లేఖనములలో ప్రదర్శించబడియున్నది. వారి జీవితాలు సాక్ష్యమిస్తున్నాయి. ఎందుచేతనంటే "వారు దృఢమైన విశ్వాసపు పండితులు మరియు వాక్యము సాక్ష్యమువలన జయించిరి (చూడు ప్రకటన 12:11)."[5] హేబెలువంటి సాక్ష్యాలు – దేవుడిచ్చిన "సాక్ష్యము" (*martureō*) – ప్రోత్సాహమునిస్తాయి మరియు అంతమువరకు విశ్వాసముగలవారుగా ఉండుటను గురించిన సాధ్యతను సాక్ష్యముయిస్తున్నాయి.

**సాక్షి సమూహము మేఘమువలె** "మనలను ఆవరించియున్నందున" అనునది వర్తమానకాలములో తెలియజేయబడియున్నది. 11వ అధ్యాయములో పేర్కొనబడిన వారందరు ప్రేక్షకులు మరియు ప్రోత్సహించువారు. ఏదియేమైనప్పటికి, పాఠకులు ఈ సందర్భములో గతానికి సంబంధించిన విశ్వాసులైన ప్రజలను చూసారు మరియు వారి విశ్వాసాన్ని లేఖనముల ద్వారా చూడగల వారుగా ఉంటున్నారు. బలహీనతలు ఉన్నప్పటికి

వారి విశ్వాస విజయాలు, నేటి సతమతమగుచున్న క్రైస్తవులు అనుసరించడానికి అద్భుతమైన ఉదాహరణలను అందిస్తున్నాయి.

పౌలు క్రైస్తవ జీవితమును నియమం ప్రకారము పరుగెత్తు ఒక పరుగు పందెముగా చిత్రీకరిస్తూ ఉన్నాడు (1 కొరింథీయులకు 9:24; 2 తిమోతి 2:5). హెబ్రీ రచయిత తన పాఠకులను ఉపమాన రూపముగా పందెపు రంగానికి తీసుకువెళ్ళాడు, అక్కడ ఒక యవ్వనస్థుని వలె అతడు సమయాన్ని గడుపుతున్నట్టు ఊహించవచ్చు. హెబ్రీయులకు 10:36లో అతడు తన మనస్సులో దీనిని కలిగియున్నాడు, ఇందులో **ఓపికతో** (*hupomonē*) అను మాట గురి యొద్దకు పరుగెత్తుతున్న పట్టువిడువని ప్రయాసను సూచిస్తుంది. గ్రీకు ఆధిపత్యము కొనసాగుతున్న కాలములో యూదయాలో కూడా సాధారణముగా అనేక రకములైన పోటీ పందెములు ప్రవేశపెట్టబడుతుండేవి. గ్రీకు పందెములన్నిటిలో ఎక్కువగా పోటీపడుతున్నటువంటి వారికి ఓర్పు అనేది ఒక ముఖ్యమైన అవసరతయైయున్నది.[6] గ్రీకు పదమైన (*agōn*) అనే మాట "పరుగు పందెము" అను మాట ఆంగ్ల భాషలో "agonize" అయినది. ఆ మాటకు కొనసాగుతూ ఉన్న పోరాటము అని వివరణనిచ్చుచున్నది. క్రైస్తవ పోరాటము పాపమునకు విరోధముగా జరుగుతున్నది.

**మనము కూడ ప్రతిభారమును ... విడిచిపెట్టి** అను వివరణ పరుగెత్తువాడు తర్ఫీదు పొందు సమయములో భారమును భరించు దానిని చిత్రీకరించుచున్నది. పందెము కొరకు ప్రతిభారమును అతడు తొలగించుకొనును. "భారము" (*ogkos*) అనగా పరుగు పందెగానికి ఆటంకపరుచు సమస్తమును సూచిస్తున్నది. **సుళువుగా చిక్కులుపెట్టు** అనునది భావాన్ని తక్షణమే తెలియజేయుచున్నది. లోకసంబంధమైన ధనము కంటే దేవుని వలన కలుగు మహిమ గొప్పదని ఎంచి, ఈ లోకసంబంధమైన ఐశ్వర్యమును ప్రక్కనబెట్టిన మోషే వంటి వ్యక్తిని చిత్రించుచున్నది (11:24–26). మనము ఆయన మాదిరిని అనుసరించవలసిన వారమైయున్నాము.

"భారము" ("బరువు"; KJV) మరియు "పాపము" (*hamartia*) ఏమిటి? "భారము" అనునది మన నిజమైన దృష్టిని ప్రక్కకు మళ్లించే ఏదైనా కావచ్చు; పాపము అనునది దేవునికి విరోధముగా చేసిన బహిరంగమైన తిరుగుబాటును సూచిస్తుంది.[7] ఈ పద ప్రయోగాలు భారముతో కూడిన ఎట్టి పాపమునైనను, శరీర ఆశలను, గర్వము లేక క్రైస్తవ పరుగు పందెగాడిని కుంటుపరిచేవన్నిటిని సూచిస్తుంది. "మన రచయిత ప్రత్యేకించి కొన్ని 'చుట్టుముట్టియున్న పాపమును' సూచించుటలేదు, సాధారణ వాక్య ప్రయోగములో, అయితే పరుగెత్తువాని పాదములను భారముతో చిక్కులు పెట్టే పాపమును సూచిస్తున్నది" అని బ్రూస్ చెప్పాడు.[8] క్రియశీలకమైన విశ్వాసానికి నష్టాన్ని కలిగించుచున్న ఏ విధమైన పాపాన్ని సరిదిద్దడానికి ఈ బుద్ధి చెప్పు బోధన వర్తిస్తుంది. ఇతరులకు సంబంధించిన పాపము మాత్రమే అసహ్యమును కలిగిస్తుందని మనం ఆలోచిస్తూ ఉన్నట్లయితే మన జీవితాలకు సంబంధించిన పాపాన్ని మనము క్షమించలేము. ప్రతి పాపము దేవునికి అసహ్యమైనది; ఆయన కన్నులకు ఏ విధమైన పాపమైనను అల్పమైనది కాదు.

హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలో అతిప్రాముఖ్యమైన విషయము, అవిశ్వాసుల యొక్క పాపము గురించినది అని ఒక రచయిత తెలియజేసాడు.[9] అవిశ్వాసము దేవుని వాగ్దానములయందలి విశ్వాసములేకుండుటయే. అవిశ్వాసము సంపూర్ణమైన విశ్వాస

భ్రష్టత్వమునకు నడిపించను, ఇదే హెబ్రీ పత్రిక యొక్క తొలి చదువరులకు నిజమైన ప్రమాదముగా ఉన్నది (చూడు 6:4-6; 10:26-29). అదివారు నిరవదికముగా అనుభవిస్తున్న శోధనయైయున్నది. ఒకడు దానిని తప్పించుకొనుటకు క్రీస్తు సిలువ మీద అనుభవించిన తిరస్కారము లేక అవమానములో పాలు పంచుకొనవలసియున్నది (వచనము 2).

**మనము ఓర్పుతో పరుగెత్తుదుము** అనునది సహనముతోను మరియు ఓర్మితోను కొనసాగుటకు పిలుపు. ఒక పరుగు పందెగాడు పోటిని పూర్తిగా ముగించలేకపోయినట్లయితే, అతడు ఏమి సాధించినవాడుకాడు. గనుక క్రైస్తవ జీవితములో కూడ అది వాస్తవము. మనము మంచిని చేయడములో అలసినవారమయినయెడల మరియు క్రైస్తవ పరుగు పందెము యొక్క ముగింపునకు ముందుగానే పరుగును ఆపివేసినయెడల మనము నిత్యమహిమను ఆశించలేము (గలతీయులకు 6:9). మహిమ యుక్తమైన జీవితానికి మనకు అడ్డదారి లేదు, అయితే పందెము సమయముతో కూడినదని మరియు అంతమువరకు పరుగెత్తుటకు ప్రయాస పడవలనని గుర్తించుకొనవలసియున్నది. అనేకులు పందెపు రంగములో పరుగెత్తుటకు శారీరికమైన చురుకుదనము లేనప్పటికి తమ హృదయములో పందెపు రంగములో పరుగెత్తుతున్నారు. వయస్సు మీద పడిన పరిశుద్ధులు అలసియున్నారు లేక ఒకప్పుడు దేవుని సేవా కార్య క్రమములను జరిగించినవారు మరలా సేవకార్యములను చేయడానికి బలహీనులైయున్నారు. శరీర సంబంధమైన శౌర్యములో విఫలులైనప్పటికి కూడ దేవుడు వారి హృదయ సంబంధమైన స్థితిని లెక్కిస్తాడు (పోల్చి చూడు 1 రాజులు 8:18).

**వచనము 2. విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన** యేసు వైపు చూచుట ద్వారా, గొప్ప ప్రోత్సాహము వచ్చును.[10] క్రీస్తు ప్రతి భారమును మరియు పాపమునకు నడిపించు శోధనను ప్రక్కనబెట్టుట వలన ఆయన మన ఆశీర్వాదకరమైన విమోచకుడుగా ఉండగలడు. మనము నిరవధికముగా మన **యేసు వైపు** చూచుచుండవలసియున్నది. "వైపు చూచుట" లేక "స్థిరముగా లేక కదలని" (*aphoraō* నుండి) అను భావమైయున్నది. మనము "ఇతర విషయముల నుండి కన్నులను త్రిప్పి మరొక దాని మీద స్థిరముగా నిమగ్నము" చేయవలసినవారము - ప్రాముఖ్యమైనది, మన క్రీస్తు ప్రభువు[11] వైపు దృష్టించగలవారమైయున్నాము. దేవుడు మన జీవితములలో అనుసరించడానికి క్రీస్తును ఒక మాదిరిగా అనుగ్రహించియున్నాడు, ఏలయనగా ఆయన జీవితము మరియు బోధలు పరిపూర్ణమైనవైయున్నవి. ఆయన శరీరధారియై రాక ముందు ఉన్నికిలో లేని ఆయన మాదిరి జీవితము ద్వారా బలమునకు సంబంధించిన ఆధారమును మనము ఇప్పుడు కలిగియున్నాము. ఆయన శ్రమలు యితర హతసాక్షులకంటే సూదూరముగా వెళ్లాయి; కాబట్టి, చదువరులు వారి బరువులు భరించలేనివని తలంచిన యెడల యేసువైపు చూడవచ్చును. "వారు అపహస్యము చేయబడిన వారుగాను, దౌర్జన్యము నొందినవారుగాను, దూషింపబడినవారుగాను, విడువబడినవారుగాను, గూడచారుల చేత అప్పగింపబడినవారుగాను, ఖైదు చేయబడినవారుగాను, అన్యాయముగా నిందింపబడినవారుగాను మరియు చివరకు చంపబడినవారుగాను ఉండవచ్చును - కాని ఆయన కూడా ఆ విధముగానే అనుభవించియున్నాడు."[12]

మనము కుడివైపునకుగాని ఎడమ వైపునకుగాని చూడవలసిన పనిలేదు మరియు

నిశ్చయముగా వెనుదిరిగేవారముకాము (లూకా 9:62), కాని యేసువైపు చూచుచూ, ముందుకు నడిచేవారము.[13] ఆయన "నూతనమైనదియు, జీవముగలదియు" అయిన మార్గమును ప్రారంభించిన మన విశ్వాసమునకు ప్రథమ "కర్త" (హెబ్రీయులకు 10:20). ఆయన "దానిని కొనసాగించువాడు" అనగా పాత నిబంధనలో కేవలము ఎదురు చూసిన రక్షణను విశ్వాసము ద్వారా ఆయన సంపూర్ణతకు తెచ్చియున్నాడని అర్థం. కావున ఆయన పాత నిబంధన దేనిని చేయజాలకపోయెనో (10:1) ఆ "సంపూర్ణతను" మనకు తెచ్చుచున్నాడు. యేసు మనకు విశ్వాసము ఇస్తున్నాడు మరియు దానిని పరిపూర్ణముగావించుచున్నాడని కొందరు వ్యాఖ్యానించుచున్నారు. ఏది ఏమైనప్పటికి, వ్యక్తిగతమైన విశ్వాసము ఎంతో కొంత దేవుని వలన ఇవ్వబడినది కాదు. పరిశుద్ధ గ్రంథము విశేషముగా స్పష్టపర్చునదేమనగా, అట్టి విశ్వాసము దేవుని వాక్యము వినుట వలన కలుగుచున్నది. విశ్వాసము క్రీస్తునందే పరిపూర్ణతకు చేరుకొనుచున్నది; మన విశ్వాసమునకు గొప్ప ప్రేరేపణను యిచ్చువాడు ఆయనే.[14] మన విశ్వాస నడకలో అనుసరించడానికి ఆయన సంపూర్ణమైన మాదిరియైయున్నాడు.

"విశ్వాసము" అనే పదమునకు ముందు ఆంగ్లములో "ది" అనే ఉపపదం మన విశ్వాసమునకు మూలమును గ్రీకు వాక్యభాగము తెలియచేస్తుందని సూచించుచున్నది. బాహ్య "విశ్వాస" ప్రణాళికను మనము కలిగియున్నాము; క్రైస్తవులు ఏదైన ఒక వ్యక్తిగతమైన అనుభూతికి సంబంధించిన విశ్వాసమును అంగీకరించరు. "ఒక్కసారే అప్పగింపబడియున్న బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని" యూదా 3 వచనము తెలియజేయుచున్నది, అంటే, అది "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడియున్న *బోధ (విశ్వాసము)* నిమిత్తము పోరాడవలెనని" (KJV ఒత్తి పలికినది, చేర్చబడినది) తదుపరి "విశ్వాసము" ఇక్కడ క్రైస్తవ సిద్ధంతము లేక బోధను వివరణనిస్తున్నది. అది "ఒక్కటే విశ్వాసము" అని ఎఫెసీయులకు 4:5లో తెలియజేయబడినది.

"అది ఎటువంటి దృశ్యమైన విషయాన్ని ఆధారము చేసుకొనక లేక చిక్కుబెట్టు సాక్ష్యమును గాని ఆధారం చేసుకొనక, అది కేవలం దేవునియందలి శుద్ధ విశ్వాసమును, యేసు క్రీస్తు పొందిన ఎత్తిపొడుపులు, కొరడాదెబ్బలు, సిలువ మరణము, వెలివేత మరియు భంగపాటుల ద్వారా అందివ్వబడినది,"[15] అని బ్రూస్ వ్రాసాడు. దేవునియందలి ఆయన విశ్వాసమును ప్రజలు అపహాస్యము చేసినప్పటికిని ఆయన **వారు చేసిన అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించాడు** (మత్తయి 27:43 చూడు).[16] ఆయన జీవితమంతా, తండ్రియందు ఆయనకున్న విశ్వాసమునందు కేంద్రీకరించబడియున్నది. గెత్సెమనే తోటలో ఉన్నప్పుడు ఆయన తననుతాను సంపూర్ణముగా దేవునికి అప్పగించుకొన్నాడు (మార్కు 14:36).

అప్పటినుండి సిలువను గూర్చిన సామాన్య దృక్పథం తీవ్రంగా మారిపోయినది; అతి గరుకుగాను, కఠినముగానున్న మాను కొయ్య మీద బాధననుభవిస్తూ, చనిపోతున్న వారికి సంభవించే అవమానకరమైన తిరస్కారపు స్థాయిని, తీవ్రతను మనము అరుదుగా ఊహించగలము మరియు అన్ని వర్గాల ప్రజలకు అది కలుగుజేసిన అవమానమును విధించు హింసను మనము గ్రహించగలము. అది శిరచ్ఛేదనము, విద్యుత్తు కుర్చీ, తలలు కోయు యంత్రము, లేక ఒక మరణపాశపు సూదిమందు కన్నా ఎన్నోరెట్లు, ఎంతో తీవ్రమైన స్థాయిలో అవమానకరమైనది. అటువంటి శిక్ష అతి చెడ్డ దుర్మార్గులైన

నేరస్తుల కొరకు సిద్ధము చేయబడినది. అటువంటి వ్యక్తిని "శపించబడినవాడు"గా ఎంచుత్తారు (ద్వితీయోపదేశకాండము 21:22, 23; చూడు గలతీయులకు 3:13). క్రీస్తు నేరస్తుడుగా తీర్పు తీర్చబడియున్నాడు, మ్రాను మీద వ్రేలాడదీయబడినవాడు "శాపగ్రస్తుడు" అని లేఖనములలో చేర్చబడియున్నాడు. పొడవబడిగాని వ్రేలాడదీయబడి చంపబడు సమయములో తలమీద కప్పువేయడం సంప్రదాయం, అయితే యేసు ముఖము సర్వలోకమునకు బాహాటముగా ప్రదర్శింపబడినది. చివరకు ఆనాటి సర్వసాధారణమైన ఉగ్రవాదులు, యిద్దరు దొంగలు లేక (మత్తయి 27:38) "దుష్కార్యము చేయువారు" (లూకా 23:32; [KJV; ASV] అనగా చెడును చేయువారు లేక "చెడ్డ మనుష్యులు"), ఆయనకు విరోధముగా మాట్లడియున్నారు. ఆయన ఏదైతే సహించియున్నాడో అది "ఆయనకు విరోధముగా ప్రతికూలమైనది" (RSV); యేసు "అవమానమును నిర్లక్ష్యము చేయుట," తన చుట్టూ గుమి కూడియున్న గుంపు తన గురించి ఏమనుకుంటున్నారో దానిని పట్టించుకోలేదు. ఆయన తన తండ్రికి ప్రియమైనవాడని ఆయన ఎరిగియున్నాడు. **ఆయన తండ్రి సింహాసనము యొక్క కుడిపార్శ్వమున** ఉండుట వలన ఇప్పుడు ఆయన అత్యంత ఉన్నతమైన గౌరవ మహిమలు పొందుకొనియున్నాడు.

హెబ్రీ పత్రిక యొక్క మూల పాఠకులు కూడా అగ్నివంటి శత్రుత్వాన్ని భరించారు మరియు ఓర్పుతో కొనసాగుట అవసరమైయున్నది. వారి ఆత్మలను మరియు మన ఆత్మలను, మరియు వాస్తవానికి, సర్వమానవులందరి ఆత్మలను రక్షించుట కొరకు ఆ ఘోరమైన శ్రమలను యేసు "ఓర్చుకొనియున్నాడు." ఈ కార్యము ఆయనకు గొప్ప **సంతోషాన్ని** కలిగించియున్నది.

**వచనము 3.** ఈ క్రైస్తవులందరు ఆయన ఓర్చుకొనిన **తిరస్కారమంతయు తలంచుకొని, మరియు సడలిన హృదయాలుగలవారై ఉండకుండా స్థిరముగా ఉండునట్లు** ఆయనలా కావలి. "తలంచుకొను" అను ఈ మాట (*analogizomai* నుండి)[17] ప్రాథమికముగా "ఒక సాదృశ్యమును తీయుట" అను అర్థము. అవమానము మరియు అపహాస్యములు మనకు కూడా సంభవించినప్పుడు వాటియందు మనము ఏ విధముగా సహనముతో నిలకడగా ఉండాలో నేర్చుకొనడానికి మన జీవితాలను యేసు పొందిన శ్రమలతో పోల్చుకొనగలము. "అవమానమును నిర్లక్ష్యపెట్టి" శ్రమలను అనుభవించినప్పటికిని క్రీస్తు సిలువమీద తాను పొందబోయే గొప్ప ఆనందము మీద దృష్టి నిలిపాడు. మన పొరుగునున్న మనుష్యులనుండి కలుగుచున్న అవమానమును గురించిన దాని కన్నా మనము సిలువ శ్రమల వలన మనము పొందబోయే ప్రతిఫలములను గురించే ఆలోచన చేయాలి.

సర్వసాధారణముగా, విశ్వాసమునుండి తొలగిపోతున్న దిశగా మొదటి అడుగు వేస్తున్నప్పుడు, ధైర్యము తప్పిపోవడము మరియు క్షీణించిపోయి శోషించి పోవడము దానివెంట తరుముకొనివస్తాయి.[18] ఎంత గొప్పగా అలసిపోయిన నిద్రలేని రాత్రిని యేసు గడిపాడు! ఆయనకు కలిగిన శ్రమలను (లేక కనీసము ఆరు సార్లు నిర్నిమిత్తముగా విచారణలు జరిపారు), ఆయన వీపుమీద కొరడా దెబ్బలు, తలమీద ముళ్ళకిరీటము వలన కలుగుచుండెడి నిరవధికమైన భాద, వారు ఏమిచేయుచున్నారో ఎరుగని ఆ ప్రజల కొరకైన ఆయన దుఃఖము మరియు జాలితో కలిసిపోయినవన్నిటిని ఊహించు. ఈ పరిస్థితులన్నిటి బట్టి, ఆయన పూర్తిగా వేదనలో మునిగిపోయాడు. అయినను, ఆయన యెదుట ఆనందముతో

కూడిన నిరీక్షణ ఉంచబడియున్నది, మనము కూడా ఆ విధముగానే కలిగియున్నాము. కడపటి ఫలితాన్ని పొందటానికి మన నిరీక్షణను కోల్పోయినప్పుడు మనము వెంబడించు ప్రయాసను విడిచిపెడతాము. మనము "కలుగు బహుమానము పొందవలెనని గురి యొద్దకే" పరుగెత్తాలి (ఫిలిప్పీయులకు 3:14).

అత్యధికమైన గొప్ప మహిమతో కూడిన స్థానమును, తన తండ్రికి సమీపముగా తిరిగి వెళ్ళి దేవుని యొక్క కుడి పార్శ్వమున కూర్చుండుట క్రీస్తు యొక్క బహుమానమైయున్నది. గ్రీకు భాషలోని ఉత్తమ కాలములోని క్రియా పదము ఆయన ఆసనమును గతకాలములోనే పొందియుండి మరియు రాజరిక గౌరవముతో ఆ పరలోక సింహాసనము మీద నిరవధికముగా కూర్చుని కొనసాగుతున్నాడు అని సూచించుచున్నది.[19] ఆయన మెస్సీయత్వమును నిరాకరించిన అజ్ఞానులైన **పాపుల** వలన పొందిన ధౌర్జన్యమును మరియు గొప్ప బాధను క్రీస్తు సహించియున్నాడు. అందునుబట్టి ఆయన తాను ఏమి చేయాలో దానిని ఇష్ట పూర్వకముగా అంగీకరించాడు, ఎందుచేతనంటే ఆయన కొరకు ఏమి సిద్ధపర్చబడియున్నదో ఆయనకు తెలియును.

ఆ కారణము చేత అదే తరహా పందెము మనముందు ఉంచబడియున్నది. అది కష్టమైన మరియు శ్రమలతో నిండియున్నది. దానిని విశ్వాసముతో పరుగెత్తి సాధించడానికి మనలను శ్రమపెట్టే ప్రతి భారమును విడిచిపెట్టి మనము దాని కొరకు సిద్ధపడియుండవలసియున్నది. మనము యేసు మీద దృష్టినిలిపి, మనమెప్పుడూ కూడా విశ్వాసమును విడిచిపెట్టియుండకుండా దానిని అంతము వరకు కాపాడుకొని ఉండాలి. అటువంటి విశ్వాసముగలిగి మనకు ముందు నడిచిన వారిని దేవుడు అంగీకరించిన విధముగానే, పందెపు రంగములోని చివరి గీతను చేరి గెలిచిన వారికి ఇవ్వడానికి జీవకిరీటమును అనుగ్రహించడానికి దేవుడు ఎదురు చూస్తూ ఉన్నట్టుగా మనము కనుగొనగలము.

### దేవుని పిల్లలగా క్రమశిక్షణ (12:4-11)

**4మీరు పాపముతో పోరాడుటలో రక్తము కారునంతగా ఇంక దానిని ఎదిరింపలేదు. మరియు**
**5-6-నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము**
**ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము**
**ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించునట్లు మితో సంభాంషించు ఆయన హెచ్చరికను మరచితిరి.**

**7శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు; దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? 8కుమాళ్లయిన వారందరు శిక్షలో పాలుపొందుచున్నారు, మీరు పొందనియెడల దుర్బీజులేగాని కుమారులు కారు.**
**9మరియు శరీర సంబంధులైన తండ్రులు మనకు శిక్షకులైయుండిరి. వారియందు భయభక్తులు కలిగి యుంటిమి; అట్లయితే ఆత్మలకు తండ్రియైనవానికి మరి యెక్కువగా లోబడి బ్రదుకవలెనుగదా? 10వారు కొన్ని దినములమట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను**

**శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలుకొరకే ఆయన శిక్షించుచున్నాడు. [11]మరియు ప్రస్తుతమందు సమస్తశిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును.**

దేవుని ప్రేమను వారి యెడల సూచించడానికి దేవుడు దండించుచున్నాడు అని హెబ్రీయులకు ఋజువులను రచయిత ఇవ్వడము జరిగినది. మొదటిగా, ఈ సత్యమును లేఖనములు సాక్ష్యమించుచున్నావని ఆయన ప్రకటించాడు. తర్వాత, వ్యక్తిగతమైన అనుభవమునుబట్టి ఆ సూత్రాన్ని నేర్చుకొనియున్నాడని ఆయన నిర్ణయించాడు, ఎందుకనగా దానిని మనము పిల్లల యెడల ప్రేమించు తండ్రి యొక్క క్రియలలో చూస్తున్నాము. చివరికి క్రమ శిక్షణనుబట్టి కలుగు ఆశీర్వాదకరమైన ఫలములను ఆయన వివరించియున్నాడు.

**వచనము 4.** మొదటి పాఠకులు పాపముతో **పోరాడుటలో రక్తము కారునంతగా** యేసు పోరాడినట్లు పోరాడియుండలేదు. వారి పోరాటము దేవుని క్రమ శిక్షణను అంగీకరించుటకు నేర్చుకొనుట కడపటి ఆశీర్వాదమైయున్నది. గతములో హతసాక్షులుగా శ్రమలనొందినవారు లేరని ఈ వచనము యొక్క అర్థముకాదు. (అపొస్తలుడైన యాకోబు ఖడ్గము చేత శిరచ్ఛేదనముగావింపబడి చంపబడ్డాడు; అపొస్తలుల కార్యములు 12:2). అలాగే భవిష్యత్తులో విశ్వాసమునుబట్టి ఎవ్వరూ కూడా చనిపోరు అని దీని భావము కాదు. ఈ క్రైస్తవుల సమూహము తమ వీపుల మీద రక్తసిక్తమైన కొరడాదెబ్బలు (పౌలు పొందినట్లుగా) పొందియుండలేదు లేక రాళ్ళ దెబ్బలు (యేసు రక్తసంబంధియైన యాకోబు పొందినట్లుగా) పొందియుండలేదు.[20] వారు హింసకు దూరమవ్వడము వారి పిరికి తనపు క్రియలుగా ఉన్నాయి లేక యూదామతస్తులతో సర్దుబాటు చేసుకొనియుండవచ్చును. రాజీపడటము అనునది నేటి సమస్యగా కూడ ఉన్నది: గతములో బాధను అనుభవించుటకు ధైర్యమును చూపించిన వారివలె కొంతమంది ధైర్యమును చూపలేనివారుగా ఉన్నారు. వారు శ్రమలను తప్పించుకొనుటకు క్రైస్తవ్యమునుండి “అన్యుల” అలువాటలను, దయానియముగా మరియు సహనముతో ఇతరుల చేతులలో శ్రమనొందుటకు ప్రయత్నించారు!

**వచనములు 5-6. క్రమ శిక్షణ** వచ్చునని లేఖనములు బోధిస్తున్నాయి (వచనము 5). లేఖనాలు ఏమి చెప్పాయో వాటిని హెబ్రీ పాఠకులు **మర్చిపోయి** ఉన్నారా? లేఖనాలు మర్చిపోయారని అనుకొందాము, అందునుబట్టి రచయిత వారిని నిందించియున్నాడు.

సామెతలు 3:11, 12లోని వాక్యములను ఈ వాక్య భాగములో ఉలేఖించబడినది మరియు ఈ లేఖన భాగాన్ని మొదటి శతాబ్దపు హెబ్రీయులతో ప్రత్యక్షముగా మాట్లాడి ఉన్నట్లుగా అన్వయించబడియున్నాయి. సామెతలలో గద్దించబడిన “ఆ కుమారుడు” మనలో ఒకడు కాదు! బైబిలు ఎల్లప్పుడు ప్రస్తుతానికి చెందినది; అది ఎల్లప్పటికి అన్వయించుకొనడానికి సరిపోవునది. పాత నిబంధనలోని సత్యమునకు సంబంధించిన సూత్రలను సాధ్యమైనప్పుడు అన్వయించుకోవాలి. మన దేవుడు శిక్షించుట ద్వారా తాను **ప్రేమించు** కుమారునికి “నేర్పిస్తాడని” మనము గుర్తుంచుకోవాలి.

ఈ రకమైన అన్వయింపును 3:7-11లో మనము చూచియున్నాము, శతాబ్దాల క్రితము చెప్పబడిన మరియొక గద్దింపును మొదటి శతాబ్దములోని హెబ్రీ పాఠకులకు

అన్వయించబడియున్నది (చూడు కీర్తనలు 95:7-11). ఉల్లేఖించబడిన వాక్య భాగము "క్రమ శిక్షణ"కు (*paideia* నుండి) సంబంధించినది, అందులో ఒక పిల్లవానికి[21] ఇచ్చు తర్ఫీదు మరియు ఉపదేశపు ప్రక్రియ ఇమిడియున్నది. సాంప్రదాయ గ్రీకు భాషలో ఆ మాట ఒక "విద్య"[22]ను సూచిస్తున్నది. "శిక్ష" అనేది ఆ మాట యొక్క భావార్థమును తీసుకొనరాదు, అయితే ఏదో ఒక రకమైన "శ్రమ"ను కొంతమట్టుకు సందర్భమునుబట్టి తెలియజేయుచున్నది. సాధారణమైన యూదుల దృక్పథములో, "శిక్షించుట" అనునది క్రమశిక్షణగా లేక నేర్చుకొనే ఒక పద్ధతియని గ్రహించారు.[23]

**వచనములు 7, 8. కుమారులుగా** మనము శ్రమపడుతున్నప్పుడు (వచనము 7), మనము ఆ కుమారుని అనుసరిస్తున్నాము (5:8). దాని ప్రతిఫలము మహిమాయుక్తముగా ఉంటుంది. యేసు "అనేక మంది కుమారులను తాను పొందిన శ్రమలవలన మహిమకు తెచ్చుచున్నాడు," అనే సత్యాన్ని తెలియజేయడంలో హెబ్రీయులకు 2:10 సహకరిస్తున్నది. అపొస్తలుల కార్యములు 14:21, 22లో పౌలు బర్నబాలకు చెప్పిన విధముగా, మొదటిగా ఎంతో కొంత శ్రమానుభవము లేకుండా కడపటి ఉన్నతమైన మహిమలోనికి ప్రవేశించడానికి ఏ ఒక్కరు ఆశించకూడదు. ఆ వాక్య భాగము ఒక "శ్రమల కాలము"ను సూచించుట లేదు, అయితే ఈ జీవితములో నిరంతము సంభవించే శ్రమలకు సంబంధించినది.

**క్రమ శిక్షణ** అనేది తన **పిల్లల** కొరకైన దేవుని ప్రేమకు ఒక తార్కాణముగా ఉన్నది శ్రమల లేమిలో ఉండటము అనేది మనము సాతాను పిల్లలమని తెలియజేస్తున్నది! మనయందరి యొక్క స్వభావము ఆ విధముగా ఉన్నది గనుక మనకు క్రమశిక్షణ అవసరము (10 వచనములో వివరించబడియున్నట్టుగా). అది మన కొరకు "అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమా భారమును కలుగుజేయుచున్నది" (2 కొరింథీయులకు 4:17). విశ్వాసము నిమిత్తమై కొన్ని శ్రమలను **సహించుచున్నప్పుడు** మనము ఆ విశ్వాసాన్ని విడిచిపెట్టకూడదని ప్రధానమైన ఆలోచనగా ఉన్నది.

ఎందుచేత మనము దేవుని క్రమశిక్షణను లేక అది మనకు మంచిదనే దృక్పథాన్ని ఎందుకు ఆశించాలి? రచయిత మూడు కారాణములను తెలియజేస్తున్నాడు. (1) మనము దేవుని పిల్లలమనుటకు నిర్దిష్టమైన ఒక సూచనగా ఉన్నది (వచనము 8). క్రమ శిక్షణ రాహిత్యముగల పిల్లలు ప్రేమింపబడరు. డోనాల్డ్ గత్రీ ఇలా వ్రాసాడు, "ఒక కుమారుని క్రమ శిక్షణలో ఉంచడానికి అశ్రద్ధ చూపే ఏ తండ్రియైనా, తండ్రిగా ఉండుటకైనా సామర్థ్య లోపాన్ని కలిగియుంటాడు మరియు క్రమశిక్షణనుండి తప్పించుకొను ఏ కుమారుడైనా తన కుమారత్వని పోగొట్టుకుంటాడు."[24] (2) క్రమశిక్షణ మనకు ఉత్తమమైనదని వెనుదిరిగి తర్వాత చూడవచ్చు మరియు పరిపక్వతగల యవ్వనులుగా వృద్ధియగుటకు సహాయపడుతుంది (వచనములు 9, 10). (3) దాని ద్వారా మనము "ఆయన యొక్క పరిశుద్ధతలో పాలు పొందుటకు" వెళ్ళగలము (వచనము 10). ఈ విషయము దగ్గర మాత్రమే ఈ పత్రిక దేవునిని మన "తండ్రి"గా సూచించున్నది (వచనము 9).

**అక్రమముగా (దుర్బీజులేగాని)** పుట్టిన సంతానానికి ఏ విధమైన వారసత్వము అనుమతించబడదు అనే పురాతన సాంప్రదాయానికి సంబంధించిన విషయాన్ని రచయిత భావించాడు. రోమీయుల చట్టము ప్రకారము అటువంటి పిల్లలు **తండ్రి**(లు) ఆధీనములో ఉండరు, వారికి అతడు క్రమశిక్షణ నేర్పలేడు.[25] దేవుడు మనలను క్రమ శిక్షణ గలిగిన

వారముగా అంగీకరించినప్పుడు ఆయన మన తండ్రియైయున్నాడని బాహాటముగా ప్రదర్శిస్తున్నాడు మరియు చివరకు లోకము మనలను వెలివేయబడినవారుగా ఎంచినను చట్టబద్ధమైన పిల్లలుగా ఉంటున్నాము.

**వచనములు 9, 10.** శ్రమలో ఒక భాగముగా **క్రమశిక్షణ** యొక్క చేరిక ఉంటే అది చాలా ప్రాముఖ్యమైనదిగా ఉంటుంది. తన పిల్లలను శిక్షించుటలో, ఒక మంచి **తండ్రి** ఒక శ్రమకు సంబంధించిన ప్రమాణమును ప్రయోగిస్తాడు. ఒకవేళ వారు అర్థము చేసుకొనలేకపోవచ్చును, లేక ఆ సమయములో ఆ విధమైన శిక్షణను వారు ఇష్టపడక పోవచ్చును. మన తండ్రి **మనమేలుకొరకే శిక్షించుచున్నాడు,** చివరికది ఆ సమయములో సంతోషాన్ని కలిగించనప్పటికి మంచి ఫలితాలను పొందటానికి అది ఉపయోగపడుతుంది. హెబ్రీయులు అనుభవిస్తున్న క్రమశిక్షణ వారికి ఒక ప్రోత్సాహమును మరియు ఒక ఆదరణను, మరియు అది వారు నిజముగా దేవుని పిల్లలైయున్నారనే నిశ్చయితను కలిగిస్తుంది.

శ్రమల ద్వారా క్రమశిక్షణను కలిగియుండుటకు అపొస్తులుడైన పౌలు ఒక మంచి మాదరియైయున్నాడు – "శరీరములో ఒక ముల్లు" (2 కొరింథీయులకు 12:7–10) – అతని గొప్ప బాధకు అది ప్రాముఖ్యమైన కారణముగా ఉన్నది, మరియు ఒకవేళ ఇబ్బంది కలిగియుండవచ్చును; కాని అతడు దాని నుండి లాభము పొందాడు. ఆ కష్టము సువార్తను ప్రకాశింపచేసినది మరియు అతనికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చినది. ఒక హీన మానవుడు మాత్రమే అటువంటి బాధ వలన కలత చెందియుంటాడు, కాని పౌలు కాదు. క్రీస్తు పౌలు దేహములో ఘనపర్చబడ్డాడు (ఫిలిప్పీయులకు 1:20). ఎందుచేతనంటే, "మహిమైశ్వర్యము" ఒక "మంటి ఘటములోనేయున్నది" (2 కొరింథీయులకు 4:7 చూడుము). దేవుని వార్తను అంగీకరించి, తన కోసమే కాదు, గాని క్రీస్తునందు నిలబెట్టడానికి, తాను దేవుని యొక్క శ్రేష్ఠమైన సేవకుడనని అర్థము చేసుకోగలిగిన స్థితికి వచ్చాడు. అతడు తన "బలహీనత"లో కూడా అతిశయించడానికి నేర్చుకొనియున్నాడు (2 కొరింథీయులకు 12:9)! "మన బాధలలో ... దేవుడు కేక వేస్తాడు: అది ఒక చెవిటి లోకాన్ని లేపడానికి ఆయన యొక్క megaphone"[26] అని C. S. Lewis గారు చెప్పినదానితో పౌలు అంగీకరించినట్లుగా ఉన్నది. "శ్రమల ద్వారా ప్రయోజనము పొందని క్రైస్తవుని నేను ఎప్పటికిని ఎరిగియుండలేదు"[27] అని Albert Barnes చెప్పాడు.

దేవుడు మన **ఆత్మలకు తండ్రి** అని విశ్వసించడము అనేది (వచనము 9) క్రైస్తవులందరికి ఆయనను "తండ్రి"గా గుర్తించడము అని అర్థము. క్రొత్త నిబంధనలో ఆయన తరచుగా ఆ పదముతో సూచించబడ్డాడు (మత్తయి 6:9; లూకా 11:2; యోహాను 20:17; రోమీయులకు 8:15, 16; గలతీయులకు 4:6). "ఆత్మలు" అనే పదము దేవదూతలను సూచించుటలేదు. ఎందుకనగా, హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో వారు దేవుని "కుమారులు"గా లెక్కించబడలేదు (1:5; 2:5, 16).

దేవుడు మన ఆత్మల సృష్టికర్తయైయున్నాడు, మనము లోకములోనికి జన్మించినప్పుడు ఆత్మ ఆయన చేత ఇవ్వబడినది. మరణ సమయములో ఒకని ఆత్మ "దానిని దయచేసిన దేవుని యొద్దకు మరల్లా పోవును" (ప్రసంగి 12:7). జ్ఞానియైన ప్రసంగి రచయితకు మనమొక "ఆత్మలకు తండ్రి"ని కలిగియున్నామని తెలియును (హెబ్రీ 12:9), అది ఇక్కడ మాత్రమే క్రొత్త నిబంధనలో ఉపయోగించబడినది "ఆత్మల తండ్రి' 'యందు విశ్వాసము

గలవానికి జీవించుట ఫలితముగా ఉన్నది. అది నిత్యజీవానికి మరియు అదేవిధముగా ఇప్పుడున్న ప్రస్తుత జీవానికి చెందిన ఉనికిని తెలియజేయుచున్నది (హబక్కూకు 2:4; హెబ్రీయులకు 10:38).

తండ్రి యొక్క క్రమశిక్షణ, **స్వల్పకాలము** (వచనము 10), ఆధీనములో ఉండడమనేది యౌవన ప్రాయములోనికి వచ్చిన మూడు సంవత్సరముల వరకు మాత్రమే ఒక గ్రీకు యౌవనస్తునికి ఉంటుంది, అది వివాహ పర్యంతరము, లేక ఒక ప్రజా ప్రభుత్వ చిట్టాలో[28] పేరు లిఖింపబడే వరకు ఉంటుంది. అదే మాదిరిలో, ఒక క్రైస్తవుడు "స్వల్పకాలము" అనగా కొద్ది సంవత్సరముల వరకే క్రమశిక్షణలో శ్రమనొందుచుంటాడు గాని, ఇంకను అది నిత్యత్వపు దృష్టిలో "కొద్ది కాలము"గానే పరిగణించబడుతుంది (2 కొరింథీయులకు 4:16, 17).

**వచనము 11.** రోమీయులకు 2:20లోని "తప్పుదిద్దు వాడు" (*paideutēs*) అనే మాట నుండి అదే అర్థమునిచ్చు **క్రమశిక్షణ** అను పదము అనువదించబడినది. అటువంటి వ్యక్తి "ఒక నేర్పించేవాడు" లేక "ఒక గురువు" అయియుంటాడు, అతడు క్రమశిక్షణను, ఉపదేశమును, ప్రత్యేకించి పిల్లలకు అందిస్తాడు. ఆ పదము *paideion* సంబంధించినదిగా ఉన్నది ("వయస్సునందున్న చిన్నపిల్లలు") మరియు "పిల్లల తప్పుదిద్దువాడు" అనే మాటకు దగ్గరగా తీసుకొనబడినది, "క్రమశిక్షణను అలవరిచేవాడు" లేక "ఒక కుమారునికి తర్ఫీదు నిచ్చేవాడు"[29] అయి ఉంటాది. బాగా తర్ఫీదు పొందిన పిల్లవాడు తనను క్రమశిక్షణను చేసిన తల్లిదండ్రుల యెడల "భయభక్తులు" కలిగియుంటాడు (వచనము 9).

ప్రేమ పూర్వకమైన దండన "పగతీర్చుకోవాలనేటట్లుగా ఉండదు, కాని అది అన్ని వేళల ఉపయోగకరముగా ఉంటుంది."[30] యౌవన ప్రాయములో అన్వయించుకోకుండ ఉండడానికి ఏది చూస్తూంటామో, తరచుగా అది వృద్ధాప్యపు దృష్టితో చూస్తే చాలా సుందరమైనదిగాక కనిపిస్తుంది. ఒకప్పుడు తలిదండ్రులు కఠినులని, మర్యాదగా నడుచుకొనలేదని నమ్మిన వారే పరిపక్వత చెందిన తరువాత భూ సంబంధమైన తలిదండ్రులను ప్రేమించుట వింతేమి కాదు? నా తండ్రి నాకు క్రమశిక్షణనిస్తున్నప్పుడు కొన్ని పొరపాట్లు చేసియుండవచ్చు, కాని ఆయన నన్ను ప్రేమించాడని నేను తెలుసుకొనియున్నాను. నేను పిల్లవాడిగా ఉన్నప్పుడు ఆ శిక్ష నాకు కఠినమైనదిగా ఉన్నట్లు కనిపించింది, కాని ఇప్పుడు నేను ఆయనను గౌరవిస్తున్నాను.

నిజమైన ప్రేమ కఠినమైన మరియు కొన్నిసార్లు తీవ్రమైన శిక్షణను కోరుతుందని తలిదండ్రులు తెలుసుకోవాలి. తలిదండ్రుల శిక్ష కొన్ని సందర్భాలలో తొందరపాటు కోపాన్నిబట్టి లేక బలీయమైన ప్రేమనుండి కూడా రావచ్చును. సాధారణముగా ఎటువంటి పరిస్థితులలోనైనా ప్రేమించుటయందే క్రియాశీలకమైన పాత్రను పోషిస్తారు, ఎక్కడైనా ఏ స్థాయిలోనైనా తమ పిల్లలు ఒకవేళ ఎటువంటి వారవుతారనే భయాందోళన ఎంతో కొంత ఉంటుంది. మనలను శిక్షించే మన భౌతికమైన తలిదండ్రులను ప్రేమించగలిగినట్లయితే, మన యొక్క ఆత్మలను అనుగ్రహించిన మన పరలోకపు తండ్రిని ఎందుకు ప్రేమించలేము? వాస్తవానికి "తమకిష్టము వచ్చిన" (వచనము 10) దానిని వారు చేస్తారు అనేది తలిదండ్రుల తీర్పు భ్రమపడేదిగా ఉంటుదని స్పష్టీకరిస్తుంది.

పిల్లల పోషణ, పిల్లవాని యొక్క విశ్వాసాన్ని వృద్ధి చేసే విధానముతో కలసి ఉండాలి.

మంచి తలిదండ్రులు తమ పిల్లల పట్ల కౄరముగాను లేక ఉన్మాదులుగాను ఉండరు, కాని వారు ఏది అవసరమైనదో మరియు నమ్మడానికి ఏది సత్యమైనదో దానిని న్యాయమైన విధానములో పూర్తిగా ఆలోచన చేసి అలా చేయడానికి ప్రయత్నిస్తారు. దేవుడు "మన మేలు కోసమే శిక్షించుచున్నాడు" అనగా పరిపూర్ణమైన మేలు, మరియు తన ఇష్టముపై ఆధారపడి తీసుకున్న నిర్ణయము కాదని అర్థమిచ్చుచున్నది. ఆయన దీనినంతటిని చేసాడు కనుక ఆయన చిత్తమునకు అనుకూలముగాను విధేయులము గాను మనలను తీర్చిదిద్దుకొనాలి మరియు అప్పుడు అంతిమముగా ఇహమందు నిత్యత్వమునందు కూడా ఆయన పరిశుద్ధతలో పాలుపొందగలము. భౌతికమైన మంచి తలిదండ్రులు వారి యొక్క పిల్లలు వారి వలనే ఉండాలని కోరుకొన్న రీతిలోనే మన పరలోకపు తండ్రి మనము ఆయనను పోలి ఉండాలని కోరుచున్నాడు. అది ప్రేమించుటలో మనమేకమై దేవుడు ఎలా ప్రేమిస్తున్నాడో మరియు ఏ విధముగా తన పోలికలోనికి ఎదగాలో అ విధముగా మనము మార్పు చెందాలి.

**తర్ఫీదు** పొందిన అను మాట *gumnazō* అను గ్రీకు పదము నుండి అనువదించబడినది, ఆ పదము *gymnasium* అను పదమునకు గుర్తించదగిన మూలమైయున్నది. "యువకులు వ్యాయామ పోటి క్రీడలలో పాల్గొనడానికి తర్ఫీదునిచ్చే గ్రీకు వ్యాయామశాల యొక్క చిత్ర రూపాన్ని అందించుచున్నది. అ బహుమానములు లోభ దురాశలతో ఉంటాయి, పోరాటము చాలా కఠినముగాను, ఆ తర్ఫీదు తీవ్రమైన కష్టముతో కూడినదైవుటుంది."[31] వ్యాయామము శరీర కండరాలను బలమైనవిగా తీర్చిదిద్దినట్లుగా జీవితములో వచ్చే శ్రమలు ఆత్మను పరిపక్వతలోనికి తెస్తాయి. అప్పుడు క్రైస్తవుడు శక్తివంతమైన శిక్షణ వలన కలుగు ప్రయోజనములను ఆశించాలి మరియు కష్టానికి తగిన ప్రతిఫలముగా వాటిని గుర్తించగలగాలి.

సరియైన తర్ఫీదు మరియు శిక్షణ "నీతిను సమాధానకరమైన ఫలమిచ్చును" మరియు "ఆయన పరిశుద్ధతలో" పాలనుగ్రహించిను (వచనము 10) ఈ ఫలాన్ని పొందడానికి మంచి ఉద్దేశము, చిత్తశుద్ధి, మరియు నీతివంతమైన జీవితమును కలిగియుండవలసియున్నది. క్రైస్తవుని ప్రధాన ఉద్దేశము దేవుని మహిమ కొరకు సేవ చేయుటయైయున్నది. మనము పవిత్ర పరచు ప్రక్రియ ద్వారా పరిశుద్ధపరచబడియున్నాము (10:22). దేవుని కృపద్వారా మరియు యేసుని ప్రాయశ్చిత్తార్థమైన మరణము ద్వారా మనమిప్పుడు పరిశుద్ధతలో పాలు పొందుచున్నాము మరియు పరలోకములో దేవుని సంపూర్ణమైన పరిశుద్ధత మనదగును (10:19).

రోమీయులకు 5:1లో "సమాధానము" మరియు "నీతి" పోలుచే కలుపబడ్డాయి, విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడుటను సమాధానము వెంటాడునని అక్కడ చెప్పబడినది. శ్రమతో కూడిన తర్ఫీదు ద్వారా పొందిన "నీతియను సమాధానకరమైన ఫలము" ఎంత అద్భుతముగా ఉంటుంది! మృధువైన ఆత్మను వృద్ధిచేసుకొనుట వలన, ప్రభువు మనకు సమీపముగా ఉన్నాము అని జ్ఞాపకము చేసుకొనుట వలన, మరియు ప్రార్థన చేయుట ద్వారా వ్యాకులతను అధిగమించుట చేత ఈ ఫలమును కాపాడుకొనగలము (ఫిలిప్పీయులకు 4:4–7).

## దేవుని కృపను వెదకడానికి మరియు విశ్వాస సంబంధమైన జీవితమును జీవించుటకు ప్రోత్సాహము (12:12-17)

**[12]కాబట్టి వడలిన చేతులను సడలిన మోకాళ్లను బలపరచుడి. [13]మరియు కుంటికాలు బెణకక బాగుపడునిమిత్తము మీ పాదములకు మార్గములను సరళము చేసికొనుడి.**

**[14]అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు. [15]మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు, [16]ఒక పూట కూటి కొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను వ్యభిచారియైనను ఉండునేమో అనియు, జాగ్రత్తగా చూచుకొనుడి. [17]ఏశావు ఆ తరువాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచు దానికోసరము శ్రద్ధతో వెదకినను, మారుమనస్సుపొంద నవకాశము దొరకక విసర్జింపబడెనని మీరెరుగుదురు.**

రచయిత విశ్వాసులైన పాఠకులకు నానా రకాలైన ఉద్బోధనను చేస్తూ స్థిరపడవలనని పిలుస్తూ ఉన్నాడు. అభివృద్ధిని సాధించడానికి (భీమా చేయడానికి) మరియు విశ్వాసమును కొనసాగించుటకు, మరియు ఎవరైనా విశ్వాసమునుండి దిగజారి దూరమవుతూ ఉన్నవారిని నిరోధించడానికి, నిర్దిష్టమైన వైఖరులు మరియు సజీవ లక్షణాలను అభివృద్ధిపర్చుకొని ఉండవలసియున్నది.

**వచనములు 12, 13.** ఎవరూ కూడ విశ్వాస యాత్రలో వెనకబడి పడిపోకుండునట్లు చేయడమనేది లేక సంఘమునుండి తప్పిపోకుండా చేయడమనేది మన కర్తవ్యమైయున్నది. విశ్వాసములో ఎవరైతే **బలహీనులుగా** ఉన్నారో వారిని బలపర్చుటకు ఆలోచన చేయవలసియున్నది (వచనము 12).

మొదటిగా బుద్ధి చెప్పు బోధన యెషయా 35:3కు దగ్గర పోలికగా ఉన్నది. రెండవది సామెతలు 4:26, 27లో ఉన్నది.[32] సెప్టూజెంటు తెలియజేసియున్నది, "నీవు నడుచు మార్గమును సరాళము చేయుము, అప్పుడు నీ మార్గములన్నియు స్థిరములగును. నీవు కుడితట్టుకైనను ఎడమ తట్టుకైనను తిరుగకుము, నీ పాదములు కీడునకు దూరముగా తొలగించుకొనుము ..." యెషయా 35 అధ్యాయము మెస్సీయాకు సంబంధించిన ఒక సందర్భాన్ని కలిగియున్నది; ఇది స్పష్టముగా 5 మరియు 6 వచనములలో గుర్తించబడియున్నది, అది మెస్సీయా చేయబోయే కొన్ని అద్భుతాలను తెలియజేస్తున్నది. (మత్తయి 11:5, యెషయాలోని సంగ్రహ వాక్యమునకు స్పష్టంగా వివరణనిచ్చుచున్నది.)

"వడలిన చేతులు మరియు సడలిన మోకాళ్ళు" అనే మాటలు బహుశా శరీరాన్ని గురించా లేక ఆత్మను గురించి వివరిస్తున్నాయా అనేది "నిరూత్సాహము మరియు నిరాశ"[33] అనే ఒక చిత్రరూపకమైన పోలికను రూపొందించి ఇస్తున్నది. పాత నిబంధన వృత్తాంతములో బబులోను నుండి తిరిగి రాబోయే చెరవాసులను మరియు వారికి అవసరమైన సహాయమును దారి పొడుగున అందించటము అనే సంగతి వర్ణించబడినది. **బెణకక** (వచనము 13) అను మాటల సమూదాయము కుంటి కాళ్ళగలవారికి నడుచుటకు కొంత సహయము అవసరమని అర్థమిచ్చుచున్నది. హెబ్రీ పత్రికలో క్రైస్తవులకు, పరలోకమునకు

వెళ్ళు మార్గములో ఉన్నవారికి అది అన్వయించబడుతూ ఉన్నది. బలవంతులైన విశ్వాసులు, బలహీనులైన వారికి ఆత్మీయ యాత్రలో సహాయము చేయవలసినవారైయున్నారు. ఆత్మీయ కుంటితనము కలిగియున్నా వారిని స్వస్థపరచుటయే ఆశించబడిన ఫలితముగా ఉన్నది. అందులకు సంఘమంతటి ప్రోత్సాహము అవసరమైయున్నది.

పౌలు ప్రకటించిన అదే విధమైన ఆలోచన రోమీయులకు 15:1లో కనిపిస్తుంది, "బలహీనమైన మనము మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులమైయున్నాము" అని పౌలు ప్రకటించాడు. "బలపరచు" అను మాట ఒక బహువచన రూపకమై ఆవశ్యకమైనటువంటి మరియు "అనేకమంది కలసికట్టుగా కృషిచేయుటను వివరణనిచ్చుచున్నది"[34] బలవంతులు నిత్యమూ దీనిని చదవుతూ ఉండాలి, మరియు అలసియున్నవారు (బలహీనులు), నిరూత్సాపర్చబడినవారు తాము ఇతరుల చేత ఎలా సహయము పొందుతారో తెలుసుకొనుటకు ఇది చదవవలసిన భాద్యతగలవారైయున్నారు. ప్రతి క్రైస్తవుడు వాగ్దాన దేశపు ఆత్మీయ యాత్రలో ఇతరులను ప్రోత్సాహించాలి. మనము త్రోవ నుండి తప్పిపోకూడదు లేక ఏవైతే మన వెనుకనున్న బలహీనులు తప్పిపోవడానికి ఆటంకాలవుతున్నాయో వాటిని అడ్డురాళ్ళుగా విడిచిపెట్ట కూడదు.

**పాదములకు మార్గములు** అనే పదము సాధారణముగా త్రోవలు వంకరగాను మరియు తరచుగా గతుకులుపడుతూ కరకుగా ఉన్నప్పుడు చురుకైన యత్నము చేయుటను వివరిస్తుంది. ఒక తిన్ననైన చదునుగానున్న మార్గము మీద నడవటము ఒక కుంటి ప్రయాణీకునికి ఏమి ఆనందముగా ఉంటుందో కదా! విశ్వాసమును విడిచిపెట్టి కొట్టుకొనిపోవడము సుళువైన మార్గముగా కనిపిస్తూ ఉంటుంది, కాని అది ఎల్లప్పుడు మరియొక ఫలితాన్ని యిస్తుందని ఋజువు పరుస్తుంది. దేవుని ఏకైక మార్గము కాలక్రమములోను ప్రయాసలోను సులభమవుతుంది (మత్తయి 11:28–30). అది "తిన్ననిది ... మరియు ఇరుకైన" మార్గమని మత్తయి 7:13, 14 (KJV)లో చెప్పబడియున్నది, అది "తిన్ననైన" మార్గముగా ఉన్నది.

**బాగుపడు నిమిత్తము** అనేది ఒక ఆత్మీయ స్వస్థతను లేక విశ్వాసమునకు పునరుద్ధరింపబడుటను తెలియజేస్తున్నది. "బాగుపడుట" అనే భావన యెషయా 6:10లో ఈ విధముగానే ప్రయోగింపబడినది, మరియు మత్తయి 13:15లో యేసు సువార్త లేక మాట వినుట వలన స్వస్థత వస్తుందని అన్వయించబడినది (యోహాను 12:40; అపొస్తలుల కార్యములు 28:28లో కూడా చూడు).

**వచనము 14.** ప్రతి దేవుని బిడ్డ ఆయన కృపలో సంరక్షించబడటయు, అందరితో సమాధానము కలిగియుండటయు మరియు పరిశుద్ధతను గొప్ప స్థాయిలో కలిగియుండటయు క్రైస్తవులకు కావలసినవైయున్నవి. ఇవన్నీ దృఢముగా కొరదగినవి మరియు మన ప్రాథామిక గురిగా ఉంచబడియున్నవి.

"ప్రయత్నించు" (*diōkō* నుండి) అను మాట ఒక బలమైన పదము మరియు ఒక గురి[35] వైపు ఆతృతగా పనిచేయుటను తెలియజేయుచున్నది. ఇటీవల కాలములో సంఘానికి సంబంధించిన శ్రమ మరియు దానికి ఏ విధముగా కార్యాచరణ చేపట్టాలి అనే ప్రశ్న లేవనెత్తబడియున్నది. ఆ ప్రశ్నకు ఇది సమాధానముగా ఉన్నది.

క్రైస్తవులు మూడు విషయముల కొరకు ప్రయాసపడాలి: అవి, సమాదానము, కృప మరియు పరిశుద్ధత అనునవి. రాహాబు అటువంటి విధానమును అనుసరించుట వలన ఇశ్రాయేలు గూఢచారులను కాపాడినది (11:31). ఆమె దేవుని ప్రజలతో సమాధానము కోరుకుని ఆశపడినది మరియు అందుకు ప్రతిఫలముగా ఆమె వారిలో ఒకతైనది. క్రీస్తు దగ్గరకు ప్రజలను తీసుకొని రావడానికి ప్రయత్నము చేయాలి, రాహాబు ఏ విధముగా యూదా మతానికి మార్పు చెందినదో ఆ విధముగా ఆమె మాదిరి విశ్వాసమునకు వారిని మార్పు చేయాలి.

పాత నిబంధ పదము "సమాధానము" (*shalom*) ప్రతి విషయములోను సంక్షేమాన్ని కలిగియుండుటను సూచించుటకు తరచుగా లేఖనములలో ఉపయోగించబడినది. పరిశుద్ధత కొరకైన పిలుపు ఎంత ప్రాముఖ్యమైనదో "సమాధానము"నకు (*eirēnē*) పిలుపు అంతే ప్రాముఖ్యమైనదని ఈ వాక్యభాగము తెలియజేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. సమాధానమును వెంటాడుట అనే ఆలోచనను క్రొత్త నిబంధన అంతటిలోను నొక్కివక్కాణించబడియున్నది (చూడు రోమీయులకు 14:19 మరియు 1 పేతురు 3:11). సమాధానపరచుట మరియు పవిత్రత అనే భావాలు తరచుగా కలసి కనిపిస్తాయి (మత్తయి 5:8, 9). ఇవి క్రైస్తవులందరు అభివృద్ధి చెందడానికి ప్రాముఖ్యమైన లక్షణాలుగా ఉన్నవి.

మనము మరి ఎక్కువగా పరిశుద్ధులము మరియు పవిత్రులముగా ఉండుటకు జాగ్రతగా ప్రయత్నము చేయాలి. "పవిత్రపరచుట" (*hagiasmos*) అను మాట "ప్రత్యేకించుట" మరియు పవిత్రముగా ఉండే భావమును మరియు వేరైన వారుగా ఉండుటను తెలియజేస్తున్నది. పరిశుద్ధతను మనము అభివృద్ధి చేసుకోలేకపొయినట్లయితే, దేవుని వలె మనము ఉండలేము. *Hagiasmos* అను మాటను తరచుగా పౌలు పత్రికలలో క్రీస్తునందున్న వాని స్థితికి సంబంధించిన విషయాన్ని తెలియజేయడానికి ఉపయోగించాడు (1 కొరింథీయులకు 6:11). క్రీస్తుతో మనకున్న సంబంధమునుబట్టి మనము ఆయన గుణలక్షణాన్ని కలిగియుండాలి; అది లేకుండా మనము ప్రభువును చూడలేము. సంఘములో కూడా అనేకమంది ప్రజలు అవినీతినుండి పారిపోయి పరిశుద్ధతను వెదకటములో విఫలులౌతున్నారు. 16 మరియు 17 వచనములలో చూపబడినట్లుగా, ఏశావు దానికి ఒక చెడ్డ మాదిరిగా ఉన్నాడు; సమస్యకు ఖచ్చితమైన పరిష్కారము 1 థెస్సలొనీకయులకు 4:1–8 కనుగొనబడినది, ఆ సందర్భములో వ్యభిచార పాపమును గురించి ఎంతో తీవ్రమైన ఆవేదనను పౌలు వెలిబుచ్చాడు.

"తిన్నని మార్గము"లను వెంబడించే దానిలో ఒక భాగముగా సహోదరుల మధ్య ఒక "సమాధాన" మార్గాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తుండాలి. నిత్యరక్షణకు చేసే ప్రయాణములో సంఘాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తున్న కలహపరుస్తున్న వర్గాలను అనుమతించకూడదనునది అనివార్యం. ఇది నిరంతరాయముగా కొనసాగుతున్న ఒక ప్రమాదముగా ఉన్నది, మనము దేవుని మార్గమును అనుసరింప లేక పోతున్నట్లయితే ఈ విధమైన అలజడులు జరగడానికి దేవుడే అనుమతినిస్తున్నాడు. సహోదరులు సహించుకొనుటకును మరియు తారతమ్యములను వారి మధ్యలో వారంతటవారే సరిచేసుకొనడానికి అభ్యాసము చేయవలసియున్నది. పౌలు 1 కొరింథీయులకు 6:1–8 వచనములలో ఈ సూత్రాన్ని బోధించియున్నాడు. "పాపముతో మనము పోరాటము

చేయవలసినవారమైయున్నాము, కాని మనుష్యులతో కాదు ...”[36]

ఏదియేమైన, సమాధానము కొరకు సత్యమును పణంగా పెట్టుట అనుమతించదగిన మార్గము కాదు. ఒకని బోధ అబద్ధమైయున్నట్లయితే, అతని ఆరాధన వ్యర్థమైనదిగా ఉంటుందని యేసు బోధించాడు. అబద్ధ బోధకులు ఏమి చేస్తున్నారో మరియు బోధిస్తున్నారో వాటిని ఇతరులను కూడ ఒప్పించిన యెడల వారు కలసికట్టుగా గోతిలోపడతారు (మత్తయి 15:8–14). చివరికి, వాస్తవమైన మరియు అంతము కాని సమాధానము దేవుని దగ్గర నుండి వస్తుంది, ఎందుకనగా ఆయన నిజమైన “సమాధానపు దేవుడు” అయి ఉన్నాడు (చూడు హెబ్రీయులకు 13:20).

ఎవరైతే భేదములకు కారుకలవుతారో వారు **ప్రభువును చూడరు.** భేదములను తలంచడము కూడ ఎంతో భయంకరమైనదని ఈ వాగ్దానము చెప్పుతున్నది. “ప్రభువును చూడడు” అనునది ఒకడు నరకానికి వెళ్ళగొట్టబడ్డాడు, ప్రభువు “సముఖమునుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండి పారదోలబడి” యున్నారని తెలియజేస్తున్నది (2 థెస్సలొనీకయులకు 1:9). ఇది విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన స్పష్టమైన హెచ్చరికయైయున్నది.

తీర్పులో అందరు దేవుని ఎదుట నిలబడతారు, కాని ఆయనను “చూడడానికి” అనగా, ఆయనతో ఏకముగా ఉండడానికి మరియు ఆయన సన్నిధిని సంతోషించడానికి అని అర్థమిచ్చుచున్నది. ఎవడును, ఎప్పుడును అపవిత్రమైన స్థితిలో పరలోకములో ఉండుటకు అనుమతించబడియుండలేదు, లేక ఎన్నటికి ఉండబోదు – అంటే, ఇంక తన పాపములో ఉండగా (యోహాను 8:21–24; ప్రకటన 21:27).

**వచనము 15.** ఆంగ్లములో “see to it” (“చూచుకొనుడి”) అనేది (*episkopountes*) నిరవదిక వర్తమానకాల పదము, *episkopeō* అనే నామవాచకము నుండి వచ్చినది. ఈ మాట 1 పేతురు 5:2లో వినియోగించబడి పెద్దల పనిని సూచిస్తుంది. అది పై విచారణ చేయువాని పనిని లేక సంరక్షకుని గురించి తెలియజేయుచున్నది. క్రీస్తును విడచిపెట్టిపోవుచున్న వారిని నిరోధించే పని అనేది, “మొత్తము సంఘమంత కనిపెట్టి యుండాలని”[37] విశదపరుస్తున్నది. **ఎవడైనను తప్పిపోవునేమో,** “చూచుకొనుడి” అనేది లోకములో ఉన్న వారిని గురించి తెలియజేయుట లేదు, గాని ఎవరైతే క్రీస్తునుండి వెలుపటకి పోయి ఉన్నారో వారందరును నిశ్చయముగా తప్పిపోయిన వారుగా ఉన్నారు. కాబట్టి ఒక విశ్వాసియైన క్రైస్తవుడు కూడా కొన్ని సమయాలలో “తప్పిపోవుచున్నాడు” గనుక వారికి ఇది మరియొక హెచ్చరికయైయున్నది. ప్రతి క్రైస్తవుడు దానిని “చూచుకొనవలను” లేక తన సొంత ఆత్మను “కనిపెట్టియుండాలి” మరియు ఇతరులకు “పై విచారణ చేయడానికి సహాయము చేయాలి.”

ఇతరులకంటే వెనుకబడి పోతున్న ఒక యాత్రికుని గురించి ఈ సందర్భములో ఈ పోలిక ప్రయోగింపబడియున్నది. ఎప్పుడైతే ఆత్మీయముగా ఇటువంటి పరిస్థితి ఏర్పడినచో **ఆ వ్యక్తి దేవుని కృప నుండి** “తొలగిపోతాడు.” యాత్రికుల సమూహపు యాత్ర నుండి ఒకడు వెనకబడి పోయినప్పుడు దారి దోపిడి దొంగల చేత దోచుకొనబడే ప్రమాదకర స్థితిలోను, బలహీనత లేక అనారోగ్యస్థితిలోను అతడు ఉండిపోతాడు. అటువంటి పరిస్థితి ఏర్పడితే, అతను ఎప్పటికీ తన గమ్యస్థానాన్ని చేరుకోలేకపోవచ్చును లేక మరల తిరిగి

ఇంటికి చేరుకోలేని స్థితిలో ఉంటాడు. అదే మాదిరిగా, ఆత్మీయ మార్గములో ప్రయాణిస్తూ వెనుకబడి పోయిన వానిని సాతానుడు తరిమిపట్టుకుంటాడు. "దానికి తగినట్టుగా చూచుకొనండి అనగా, పరిశుద్ధతకు కలుగు బహుమానమైన పరలోకపు అనుగ్రహమును పొందకుండా తప్పిపోవునేమోనని చూచుకొనండి"[38] అని Moses Stuart ఈ వాక్యానికి సంబంధించిన పూర్తి వివరాన్ని తెలియజేసాడు. అన్ని రకాలైన ముందు జాగ్రతలున్నప్పటికిని మరియు సహాయము అందించినప్పటికిని కొంతమంది దేవుని కృపకు దూరమవుతున్నారు. ఇటువంటి పరిస్థితి సంభవించినప్పుడు, "ఆయన కృప చేరుకోవడానికి అసాధ్యమైనందు వలన అది జరగలేదని కాదు కాని, దానిని వారంతటవారే వినియోగించుకోలేక పోయినందువలన, మరియు ఆయన కృప చేత మాత్రమే ఏదైతే పొందుకొనగలరో ఆ గమ్యమును చేరుకొనడములో విఫలులయ్యారు కాబట్టి అది పొందలేక పోవుచున్నారు ..."[39]

**చేదైనవేరు** అనగా పాపం మొత్తమును స్పష్టముగా తెలియజేస్తుంది. సీమోను యొక్క "చేదైన దుష్టత్వముతో కూడిన దుర్నీతి" అతని దురాశ వలన సంభవించినది (అపొస్తలుల కార్యములు 8:23) "వేరున కాసిన విషపు పండు మరియు వేరున పుట్టిన చేదు పురుగు" వలె విగ్రహారాధికుల భ్రష్టత్వము పోల్చబడియున్న దానిని ద్వితీయోపదేశకాండము 29:18లో వివరించబడియున్నది. పురుషలు మరియు స్త్రీలు అన్యదేవతల వైపు తిరిగి పోవుచు మరియు దేవుని నుండి వారి హృదయములను మార్చుకొనియున్నారు. హెబ్రీయులకు 3:12లో అదే భావము "విశ్వాసము లేని దుష్ట హృదయము"గా వివరించబడియున్నది. ఇది ఆత్మను మరియు మనస్సును పాడుచేయుచున్న హృదయములోని ఏదైనా కావచ్చు. దాని అంతర్భాము భయపెడుతూ ఉన్నది:

> ... ఒక్క చేదైనా, మరియు తిరుగుబాటు చేసే వ్యక్తి నీ మధ్య ఉన్న యెడల మొత్తము సమాజమంతటి మీద ఉగ్రత ప్రభావము ఉంటుంది, అందువలన అనేకులు అపవిత్రపరచబడియున్నారు – ఒక్క విషపూరితమైన వేరు పంట మొత్తమును నాశనము చేస్తున్నట్టుగా, ప్రతేకించి, మోషే మాటలో యిలా చెప్పబడినది, అది తుడిచిపెట్టుకొనిపోయే మంచు మరియు ఆరిపోయిన తేమవలె ఉండును (ద్వితీయోపదేశకాండము 29:19).[40]

మనము సంఘములో అపవిత్రులైన వారినుండి సభ్యులను కాపాడుటకు ప్రయత్నించాలి. "ఒక చేదైన వేరు" అందరిని పాడు చేస్తుంది. ఒక అబద్ధ బోధకుడు, కేవలము కొన్ని మాటల ద్వారా, అనేకమంది మనస్సులలో అనుమానము లేక సంశయము అనే మొక్కనాటగలడు. ఆలాగు చేసి వారిని "భ్రష్టులుగా" చేయగలడు.

**వచనము 16.** ఈ ఆలోచన భావము 15వ వచనములో ఇవ్వబడిన హెచ్చరిక మాదిరిగానే కొనసాగించబడుతూ వుంటుంది (మరియు 13:4లో కూడా పునరావృతమవుతుంది). క్రైస్తవులు తప్పిపోయి వెనుకబడి పోకూడదు మరియు దేవుని కృపనుండి తప్పిపోకూడదు. ఎవరైతే వారి జీవితాలలో పరిశుద్ధతను కాపాడుకొనుచూ, అభివృద్ధి చెందుచున్నారో వారికి ఇటువంటి పరిస్థితి సంభవించదు.

**ఏశావు** పరిశుద్ధతను వెదుకుటలో విఫలులైన వారికి ఒక ప్రప్రథమమైన ఉదాహరణగా ఉన్నాడు. పాత నిబంధనలో అతడు **వ్యభిచారి** (*pornos*)గా చిత్రీకరింపబడి యుండలేదు గాని తన యొక్క జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేయుట వలన, అతను పరిశుద్ధమైన

విషయాలవైపు తన వైఖరిలో పాపిష్ఠి. అతడు ఒక వ్యభిచారి లేక అపచారము చేసిన వ్యక్తిగా NKJV లో చెప్పబడినది. గ్రీకుమాట "వ్యబిచారి" అని విస్తృత అర్థములో వాడబడినది, మరియు ఇదే భావమునకు సమాంతరముగా "పాపిష్ఠి పని చేసాడు" (*bebēlos*) లేక "అపచారము" చేసాడు అని తెలియజేయబడినది. ఎవరైతే సత్యమైన మతాన్ని ఉపేక్షిస్తారో వారు తరచుగా తమ స్వంత దురాశలను నెరవేర్చుకొనిన వారైయుంటారు. అటువంటి వాడు ఆత్మీయ విషయాలకు విలువైన స్థానాన్ని ఇవ్వలేడు. వ్యభిచారులు మరియు ఇతర పాపిష్ఠి పనులు చేసే మనుష్యులు రెండు తత్వాలనుండి మారుమనస్సు పొందకపోయినట్లయితే వారికి అదే విధమైన శిక్షావిధి కలుగుతుంది. అట్టి వారిని దేవుని రాజ్యములో కొనసాగుటకు అనుమతించకూడదు (1 కొరింథీయులకు 5:9-11). సంఘము దేవునినుండి దూరమైపోతుంది మరియు అవినీతిని పై తిర్మానము తీసుకొనకపోవుటవలన లోకముతో కొట్టుకొని పోతుంది; క్రైస్తవులు బైబిలు ప్రమాణాలకు తగినట్లుగా తమ విధేయతను నూతనపర్చుకోవాలి.

**వచనము 17.** అపవిత్రమైన, అవినీతికరమైన ఏశావు గుణశీలము, అతను వివాహము చేసుకున్న అన్యభార్యలు, మరియు విగ్రహారాధికుల ప్రభావము వలన స్పష్టముగా ప్రదర్శితమైనది (ఆదికాండము 36:2, 3; 26:34, 35). అతనికి అతని ఆకలి నోటి (పళ్ళు) మీద ఉన్న ఆసక్తికన్నా జ్యేష్ఠత్వపు హక్కు మీద లేకపోవుట వలన అతని ప్రవర్తన "పాపిష్ఠి పని" లేక "అపవిత్రము చేసుకొన్నట్లు"గా ఉన్నది. అతడు పవిత్రమైన దానిని అలక్ష్యము చేసాడు. అతని జ్యేష్ఠత్వపు హక్కును విడిచిపెట్టమని దేవుడు బలవంతపెట్టలేదు; తన సొంత ఇష్టమునసురించే అతను చేసాడు. "పాపిష్ఠి" స్వభావాన్ని అతడు ఎంచుకొనడము చేత **ఆశీర్వాదము** అతనికి దొరకలేదు. అతడు తన జ్యేష్ఠత్వపు హక్కును మరియు తన యొక్క ఆశీర్వాదమును ఒక సాధారణమైన ఆహారముతో వచ్చే తాత్కాలిక ప్రయోజనము కొరకు అమ్మకానికి పెట్టాడు.

కుటుంబములో మొదటి స్థానమును కలిగియుండడము మాత్రమే ఆశీర్వాదము అని అర్థము కాదు, మనకు ఇవ్వబడిన ప్రత్యేక అధికారముతో కుటుంబమును ఆరాధనలో నడిపించుటము గాని అదే విధముగా అబ్రాహాము[41]కు ఇవ్వబడిన ఆశీర్వాదముల ద్వారా లభించిన స్వాస్థ్యములో రెండంతల భాగమును పొందుకొనుటయైయున్నది. ఆత్మసంబంధమైన నాయకత్వపు స్థానము విధిగా కలిగియుండడము యాకోబునకు గొప్ప విశిష్టతయైయున్నది కాని, ఏశావునకు స్వల్ప స్థాయిలో ఉన్నదని అర్థమిచ్చుచున్నది. ఏశావు గనుక దాని విలువను గ్రహించియున్నట్లయితే అతనినుండి అంత సులభముగా ఆ దీవెన తీసివేయబడియుండేది కాదు.[42] అటువైపు యాకోబును చూసినట్లయితే, అతడు దైవికమైన వారసత్వపు ఆశ్వీరాదము అభినందించి సజీవముగా నిలుపుకోగలిగినాడు. చివరకు అతని నికృష్టమైన జీవిత అంతిమ కాలములో అది స్పష్టమైనది (11:20, 21).

ఏశావు యొక్క చేదు **కన్నీళ్లు** (ఆదికాండము 27:34) స్పష్టమైన దేవుని చిత్తాన్ని మార్చడానికి ఇస్సాకు అనుమతించలేదు. ఎందుచేతనంటే, జ్యేష్టత్వపు హక్కు సర్వశక్తిమంతుడైన దేవుని ఆత్మీయ నడిపింపు క్రింద ఇవ్వబడుతుంది. ఇస్సాకు అతను మోసపరచబడ్డాడని అతనికి తెలుసును కాని, దేవుని చిత్తమును ఎరిగియున్నవాడై తన జ్యేష్ఠ కుమారుని దయనీయమైన కనీసపు అభ్యర్ధనునుబట్టి తన మనస్సును మార్చుకోడానికి

సాహసించలేదు.

**మారుమనస్సు** అను మాట కొరకు *metanoia* ఉపయోగించబడినది. తండ్రి తాను ఇచ్చిన ఆశీర్వాదమునకు సంబంధించి తన మనస్సు మార్చుకోలేకపోయాడు. అటువంటి పిరికితనపు పాపము చేయడానికి ఏశావు తనను తాను అప్పగించుకొనియుండగా అతడు మారుమనస్సు పొందినప్పటికి ఆ బహుమానము తిరిగి పొందుకోవడానికి అతనికి అనుమతించియుండలేదు. పితృసంబంధమైన ప్రేమ అటువంటి వ్యక్తికి సంబంధించిన విషయములో పరలోకపు చిత్తాన్ని అధిగమించలేకపోయినది, అందువలన ఏశావు తన తప్పిదమునకు వచ్చే పర్యావసానానికి వదిలివేయబడ్డాడు. తమ పాపములకు వచ్చు పర్యావసానములను తిరిగి తప్పించుకోవచ్చునని ఆలోచించే వారికి అతని జీవితము ఒక గుణపాఠముగా ఉన్నది; ఆ విధముగా జరిగించుకొనడానికి ఎప్పటికి అది పూర్తిగా సాధ్యమయ్యే విషయము కాదు.

ఒక విశ్వాసి జరిగించిన భ్రష్టత్వము ఏశావు యొక్క నిర్ణయానికి సమాంతరముగా ఉన్నది. ఒక వ్యక్తి తనకు వచ్చిన హింస వలన కలుగు బాధను స్వల్పకాలము తప్పించుకోవచ్చు, కాని తక్కువ విలువ కలిగిన తాత్కాలిక లబ్ధి కొరకు అతడు ఎంతో ప్రశస్తమైన దానిని పరిత్యజించి ఉండవచ్చు. భ్రష్టుడవ్వడము సాధ్యమయ్యే విషయమే కాని, అది మన దేవునికి తీవ్రమైన విషయమై ఉంది.

వాగ్దానము చేయబడిన ఆశీర్వాదమునకు దూరమవుతారు (4:1లోని "విశ్రాంతి" వలె) అనే దానికి ఏశావు మరొక ఉదాహరణగా ఉన్నాడు. విశ్వాస భ్రష్టత్వము నిత్యము నిలిచియుండే పర్యావసానములను కలిగి ఉంటుంది, మరియు ఒకప్పటికి విశ్వాసమునకు తిరిగి వెళ్లాలనే కోరిక వరకు పట్టుదలగా చేరుకొన్నప్పటికి అంతమునకు నెరవేర్చుకొనలేక నిరాశ నిస్పృహలతో జీవితాన్ని ముగించవలసి యుంటుంది. ఏశావు వంటి హృదయముగల వానికి, నిజమైన మారుమనస్సు అసాధ్యమైనదై యుండవచ్చును. పూర్తి భ్రష్టత్వము దేవుని కృప విషయమైన అతని యొక్క మంచి తరుణముతో కూడిన అవకాశమును నెరవేర్చుకొన లేకుండా చేస్తుంది. అతని అయిష్టత వలన మరియు సందర్భానుసారముగా రాబోయే దానిని పొందుకోవాడానికి విరుద్ధమైన అనర్హత వలన తన హృదయాన్ని మార్పు చేసుకోలేక పోతే, తప్పు చేసే సహోదరుని యెడల దేవుడు కూడా తన చిత్తాన్ని మార్చుకోలేడు (చూడు 6:4-6; 10:26-29).

## సీనాయి మహిమకు, "పరలోక సంబంధమైన యెరూషలేము"/ సియోను మహిమకు ఉన్న వ్యత్యాసము (12:18-24)

**[18]స్పృశించి తెలిసికొనదగినట్టియు, మండుచున్నట్టియు కొండకును, అగ్నికిని, కారు మేఘమునకును, గాఢాంధ కారమునకును, తుపానుకును, [19-20]బూరధ్వనికిని, మాటల ధ్వనికిని మీరు వచ్చియుండలేదు. ఒక జంతువైనను ఆ కొండను తాకినయెడల రాళ్లతో కొట్టబడవలెనని ఆజ్ఞాపించిన మాటకు వారు తాళలేక, ఆ ధ్వని వినినవారు మరి ఏ మాటయు తమతో చెప్పవలదని బతిమాలుకొనిరి. [21]మరియు ఆ దర్శనమెంతో భయంకరముగా ఉన్నందున మోషే - నేను మిక్కిలి భయపడి వణకుచున్నాననెను. [22]ఇప్పుడైతే సీయోనను**

**కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, [23]పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, [24]క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు.**

ఈ భాగము 12:18-29లోని మరొక హెచ్చరిక భాగమైయున్నది. మొదటి హెచ్చరిక నిర్లక్ష్యమునకు విరోధముగా ఉన్నది (2:1-4), రెండవది అవిశ్వాసమునకు విరోధముగా ఉన్నది (3:7-4:13). మూడవది తప్పిపోవుటకు విరోధముగా ఉన్నది (5:11-6:20), మరియు నాలుగవది ఇష్టపూర్వకమైన పాపమునకు విరోధముగా ఉన్నది (10:26-31). 12:18-19లోని ఐదవ హెచ్చరిక సంక్షేపముగా తెలియజేయవచ్చును, “మీకు బుద్ధిచెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి” (12:25) దేవునికి విధేయులై యుండుటను తిరస్కరించడమనేది, నిత్యశిక్షను తెస్తుంది. ఈ హెచ్చరికలు క్రీస్తు యెడల రాజభక్తిని కలిగియుండుటకు మరియు ఆయనయొద్దనుండి చదువరులు తిరిగిపోకుండుటకు రూపొందించబడియున్నవి.

**వచనములు 18-21.** మనకు అనుగ్రహించిన విశేషాధికారాలు సీనాయి పర్వతము దగ్గర దేవునితో భౌతికమైన అనుభము కలిగిన ఇశ్రాయేలీయులకు ఇవ్వబడియున్న వాటికన్నా ఎంతో గొప్పవైయున్నవి. వారు కొంత ముట్టుకొదగిన వాటి దగ్గరకు వచ్చారు, **స్పృశించి** తెలుసుకొదగినది - అయితే అది నిషేధించబడినది. వారు దగ్గరకు చేరియున్న **పర్వతము అగ్నితో**మండుచూ ఉన్నది మరియు **గాఢాంధకారము** దానిచుట్టు కమ్మియున్నది (నిర్గమకాండము 19:16-19). అనుభవపూర్వకముగా వారు చూచియున్న సంఘటనలు జీవముగల దేవుని ఘోరమైన భయమును, ఉగ్రతను వారిలో కలిగించాయి, అవి వారు ఏమి చేయాలని తలంచుకున్నారో ఆ విధముగా ఖచ్చితముగా చేయవలసియున్నది. అగ్ని, **చీకటి**, **సుడిగాలి**, మరియు బూరధని **శబ్దము** ఆ సమయములో దేవుడు ఎంత సమీపింపలేని వాడో స్పష్టంగా తెలుపుతుంది. క్రొత్తనిబంధనలోని ఆశీర్వాదములన్నిట్టిని విడిచిపెట్టి, ఎవడైన పాతనిబంధనకు తిరిగి వెళ్లడానికి కోరుకొనే వారిని చూడడం నమ్మశక్యం కానిది. దీనిని భిన్నంగా మనము ఒక ఆత్మసంబంధమైన పర్వతమునకు వచ్చియున్నాము. ఇది భౌతికముగా స్పర్శించలేనిది, ఎందుకంటే, అది ఆత్మ సంబంధమైన సీయోను పర్వతం (12:22), అది ఆశ్చర్యకరమైన ప్రయోజనములను తీసుకొనివస్తున్నది.

**వచ్చిరి** అనే వివరణ భావము 18వ వచనములో ఒక మనుష్యుడు (దేవుని యొద్దకు) రావడాన్ని లేక దేవుని సమీపమునకు ఆకర్షింపబడుటను తెలియజేయుచున్నది (చూడు 4:16; 10:1; 11:6). ఇది ఆరాధికులు దేవుని ఎదుటకు రావాలి అనే పాతనిబంధన సూచనతో గట్టిగా విభేదిస్తున్నది. యూదా మతపు యొక్క విధానము ఎంతో ఉన్నతమైనది, ఎందుచేతనంటే దేవాలయములో దేవుని ఎదుటకు రావడము ఒక గొప్ప అవకాశముగా వారికి ఉన్నదని కొంతమంది వాదన చేస్తూ ఉండి, యుండవచ్చును, కాని హెబ్రీ రచయిత దేవుని దగ్గరకు రావడము అనేది దాని కన్నా అద్భుతమైన విషయము అని చూపించాడు.

క్రొత్త నిబంధన అనుగ్రహించు అవకాశాలను తిరస్కరించు వారిపట్ల ఒక దినమున దేవుని నిజమైన భయంకరత్వం ప్రత్యేక్షమవుతుంది. పాత నిబంధన క్రింద ఉన్న వారికి బూర యొక్క శబ్దము చెవులకు గొప్ప భరింపరాని బాధను కలిగించియుండవచ్చును; అది ప్రజలను భయకంపితులను చేయుట వలన వారందరు నిలువెల్ల వణికిపోయారు. దుష్టులను భయాంధోళనతో ముంచి వేసే (చూడు 1 థెస్సలోనికయులకు 4:16) దేవుని బూర యొక్క కడపటి శబ్దము వినడానికి ఎంత భయంకరముగా ఉంటుందో! ఆలోచించు. మనము కేవలము భౌతికమైనటువంటి దేవుని భయంకరమైన ప్రత్యక్షతలు అనుభవించము. మనము వాస్తవముగా తండ్రియు మరియు దేవుని యొద్దకు రాగలిగియున్నాము (12:23).

పాత నిబంధన యొక్క ప్రత్యక్షతలు ఎక్కువగా భౌతికమైన విషయాలకు సంబంధించి ఉన్నాయి (హెబ్రీయులకు 9:11, 24); కాని క్రొత్త నిబంధనకు సంబంధించిన పరలోక యెరూషలేమువంటివి ఎన్నో ఎంతో ఉన్నతమైనవిగా మరియు పరిశుద్ధ విషయాలకు సంబంధించినవిగా ఉన్నాయి, అవి ఆత్మీయంగా స్పర్శించదగినవి. ఎవరి సన్నిధానమునకు మనము ధైర్యముగా చేరగలమో ఆ దేవుని యొక్క గొప్ప సన్నిధికి అది సాదృశ్యమైయున్నది (హెబ్రీయులకు 4:16; 9:24). హెబ్రీయులు, “ఇక్కడ, ఎక్కడో ఒక చోట (9:11, 24; cf 8:5), భౌతిక సంబంధమైనది పదార్థ సంబంధము కానిదానికంటే హీనముగా ఉన్నాయనే గ్రీకు సాంప్రదాయమును అనుసరించేవారు.”[43] రతయిత తక్కువగా చూడబడుతున్న విషయాలనుండి గొప్ప విషయాలను గురించి వాదిస్తూ కొనసాగుతున్నాడు: ఒక భౌతికమైన పర్వతమునకు మరియు మోషేకు భయపడి గౌరవాన్ని చూపించినట్లయితే, ఇంతకంటే గొప్పగా పరలోకసంబంధమైన వాటి పట్ల మనము గౌరవాన్ని కలిగియుండాలి!

నిర్గమకాండము 19:12, 13లో **కనీసము ఒక జంతువు ఆ పర్వతమును తాకినట్లయితే, అది రాళ్ళతో కొట్టబడి చంపబడాలి** అని వాస్తవమైన ఆజ్ఞగా ఇవ్వబడియున్నది. ఆ సంభాషణ ఇక్కడ అసలైన హెబ్రీ భాషకు సంబంధించిన సంగ్రాహముగా ఉన్నది. “అది రాళ్ళతో కొట్టబడాలి” అనేది ఒక బాణముతో “దాని గుండా పొడవాలి” అనే అధనముగా ఎత్తి చూపబడిన సోదాహరణము కన్న బహు చక్కని పదజాలమైయున్నది. (KJV లోని ఈ తదనంతరపు వివరణ భాగము పురాతనమైన వ్రాతలలో లేదు; అది యూదా సంప్రదాయము ప్రకారముగా చేర్చియుండవచ్చును).

మోషే యొక్క **భయము మరియు వణకుట** పాత నిబంధనలో ప్రతేకించి చెప్పబడియుండలేదు, అయితే అతడు దేవుని యొక్క “కోపమునకు మరియు తీక్షణమైన ఉగ్రతకు భయపడ్డాడు” అని ద్వితీయోపదేశకాండము 9:19 తెలియజేయుచున్నది. అదే విధముగా మండుచున్న పొదకు సంబంధించి స్తెఫను, “మోషే భయముతో వణికి, నిదానించి చూడడానికి తెగించలేదు” అని చెప్పాడు (అపొస్తలుల కార్యములు 7:32బి; చూడు నిర్గమకాండము 3:6). నిర్గమకాండము 19:16 ప్రజలందరు భయపడ్డారు అని చెప్పుచున్నది. ఇది సాధారణముగా అంగీకరించిన వాస్తవముగాను, మరియు యూదుల రచనలలో తరుచుగా కన్పించుచున్నది. బహుశా పర్వతానికి దగ్గరగా వచ్చారు అనే దాని కన్నా ఇశ్రాయేలీయులు దేవుని ప్రతేక్షతను చూసి దగ్గరకు రావడానికి బదులుగా వెనుకకు పారిపోయారు అనడము సబబుగా ఉంటుంది. ఆ విధమైన దేవుని సన్నిధి ఇశ్రాయేలీయులయెదుట ప్రదర్శింపబడుట పాపము దేవునితో సహవాసమును

అడ్డుకొంటుందని ఇశ్రాయేలీయులపై ప్రభావమును కనపరిచింది.

**వచనములు 22-24**. ఈ వచనములు పాత నిబంధన కంటే క్రొత్త నిబంధన ఎంత ఔన్నత్యము కలిగియున్నదో తెలియజేయుచున్నాయి. క్రొత్త నిబంధన పరిశుద్ధులు యెక్కడికి వచ్చియున్నారో, ఇప్పుడు **సియోను కొండకును వచ్చియున్నారని** వివరించుచున్నది. "మీరు వచ్చియున్నారు" (వచనము 22) అను వాక్యము *proserchomai*[44] అనే పదము యొక్క మూలమునుండి వచ్చినది, ఈ మత మార్పిడి చెందిన వానిని సూచిస్తుంది (తిరిగినవాడు). కావున 22 వచనం మతమార్పిడిచెందిన దానిని చూపిస్తుంది. *Proserchomai* యొక్క క్రియావాచకము బహు వచనముగాను మరియు పరిపూర్ణ కాలములో ఉన్నది, "ఒకరు ప్రారంభించి (మార్పు చెంది) మరియు ఆ ప్రకారముగా కొనసాగుచున్నారని" అర్థము. పరిశుద్ధులు ఇప్పుడు నిత్యమైన స్థలమునకు వచ్చియున్నారు, అది వారు నిలిచియుండ వలసిన స్థలము. "పాత నిబంధన యొక్క తాత్కాలిక షరతులు సమాప్తమైనవి, మరియు క్రొత్త నిబంధన యొక్క నిత్యముండు షరతులు ఇప్పుడు అమలులోనికి వచ్చాయి." తరువాత చేయవలసిన మార్పులు ఏమి ఉండవు.[45] ఆ చట్టము క్రింద జీవించిన క్రైస్తవులు, ఆ చట్టమునుండి తిరిగినవారై క్రీస్తుతో కొనసాగుతుండాలి. క్రీస్తు దగ్గరకు *రావడములో* వారు క్రొత్త నిబంధనకు సంబంధించిన అన్ని విషయములు కట్టడలన్నిటికి మార్పు చెందియుండాలి.

1. సీనాయి పర్వతానికి బదులుగా సీయోను పర్వతమునకు వారు వచ్చియున్నారు. సీయోను అనునది పురాతన యెరూషలేము నిర్మించబడియున్న కొండ, అయితే ఆ కొండ ఒక పరిశుద్ధ పట్టణమంతటిని సూచించేదిగా నిలిచియుంది. రాజరిక మరియు యాజకత్వ అధికారిక పీఠానికి సంబంధించి అది "పరిశుద్ధ సియోను కొండ" అని పిలువబడియున్నది (కీర్తనలు 2:6; KJV). అది భూలోక సంబంధమైన పవిత్ర స్థలం.[46] క్రొత్త నిబంధనలో సీయోను అనేది **పరలోక యెరూషలేమునకు** ప్రతీకగా వాడబడినది (చూడు ప్రకటన 3:12; 21:2) మరియు దేవుడు నివసించే స్థలమైన "పైనున్న యెరూషలేము"నకు ప్రాతినిధ్యము వహించుచున్నది (గలతీయులకు 4:26).

2. వాస్తవానికి, పరలోకము ఒక భూలోక పట్టణముగా భూమి మీద లేదు గాని ఈ సహోదరులు క్రీస్తు శరీరమనే సంఘములోనికి ఇంతకు ముందే ప్రవేశించి యుండుట చేత ఆ పరిశుద్ధ పట్టణములోనికి ప్రవేశించియున్నారు. ఒకవ్యక్తి రక్షణ పొంది యుండడానికి ప్రభువు దగ్గరకు వచ్చినప్పుడు నిజమైన "సీయోను"కు చేరియుంటున్నాడు. తుదకు మనము పరలోకము చేరతాము ఎందుచేతనంటే మనము క్రీస్తు యొక్క శరీరమైన ఆయన సంఘములోని సహోదరులతో ఒక భాగమైయున్నాము - ప్రభువు యొక్క సంఘమైయున్నాము. గనుక ఆ విధముగా మనము **జీవముగల దేవుని పట్టణమునకు వచ్చుచున్నాము.**

3. ఈ పట్టణమునకు రావడము వలన మనము **వేవేలకొలది దేవదూతలయొద్దకు** వచ్చియున్నాము (వచనము 22). "వేవలకొలది" అసంఖ్యాకమైన దేవదూతల యొక్క సమూహము అని తెలియజేయడానికి ఉపయోగించిన పదమైయుంది. పాపులు మారుమనస్సు పొందినప్పుడు, దేవదూతలు సంతోషించును (చూడు లూకా 15:7, 10); పరలోకమందున్న తండ్రియైన దేవునికి దేవుని బిడ్డగా నిరంతరము ప్రాతినిధ్యము వహించి వారు కొనసాగుతూ

ఉంటారు (మత్తయి 18:10), మరియు రక్షణకు వారసులైనవారికి ప్రీతికరమైన సేవ చేయుదురు (చూడు హెబ్రీయులకు 1:14). సంఘములో మనము వారి యొద్దకు వచ్చియున్నాము – కాని, వారిని ఆరాధించుటకు కాదు, అది నిషేధించబడినది (ప్రకటన 22:8, 9) అంతకన్నా ఎక్కువగా వారు, ప్రస్తుతకాలములో మనకు తెలియని విషయాలలో సహాయము చేస్తుంటారు. దేవుని సముఖమునుండి పంపబడినప్పుడు, ఈ కాలములో ఉన్న మనకు సేవ చేయుదురు, కాని తప్పనిసరిగా వెనువెంటనే దేవుని స్తుతించుటకు వారు తిరిగి వెళ్ళుతారు (ప్రకటన 5:11; 7:11; 19:6).

4. దీనికి అనుబంధముగా, మనము **పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును** వచ్చియున్నాము (వచనము 23ఎ). "మహోత్సవము" అనే మాట ఇక్కడ "సంఘము" అనే పదము కాదు. ఏలాయనగా *ekklēsia* లేక పిలువబడినవారు సంఘం అని మనకు తెలుసు, మనము దానిలోనికి వచ్చియున్నాము. "మహోత్సవమును" (*panēguris*) మరియు "సంఘము" (*ekklēsia*) అనే పదాలు ఒకే సంస్థకు భావార్థము నిస్తున్నాయి; ఏదేమైనప్పటికిని "మహోత్సవము" పాత నిబంధన కాలములో రక్షింపబడిన వారిని కూడ కలుపుకొని అర్థమియ్యవచ్చును. "మహోత్సవమునకు" వినియోగించబడిన పదము ఏదో ఒక దేవుని లేక దేవతను పూజించుకొనే ఒక ఉత్సావాన్ని తెలియజేయుచున్నది, మరియు అందుచేత సరైన ఒక ఉత్సవము జరుపుకొను జనసమూహము అనే భావాన్ని సాధారణముగా ఇస్తున్నది. దీనినుండి ఆరాధించడానికి కూడుకొనిన సంఘ సమాజపు కూడిన ఎల్లప్పుడు ఒక ఉత్సవములా ఉండాలని భావించడం మరీ విపరితంగా ఉంటుంది.

గ్రీకు మూల వాక్యములో ఏ విరామ చిహ్నము లేనందున, "మహోత్సవమునకు" సంబంధిచి ఆ వాక్యములోని ఇతర పదాలతో గల సంబంధమును ప్రశ్నిస్తున్నారు. NIVలో ఇది 22వ వచనములో, "వేవేల కొలది దేవ దూతల మహోత్సవము" అని ఉంది. NASBలో 23 వచనములో అది సంఘముతో సంబంధించిన్నట్లు పేర్కొనబడినది. ఒక వేళ అది సంఘమునకు సంబంధించినదైతే, అది సార్వత్రిక సహవాసమును తెలుపు ప్రజా సమూహము యొక్క సమావేశమును సూచిస్తుంది.

సంఘ సభ్యులు పేర్లు "పరలోకము మందు వ్రాయబడియున్నవి" (చూడు లూకా 10:20; ఫిలిప్పీయులకు 4:3; ప్రకటన 21:27). క్రైస్తవులందరు "జ్యేష్ఠులలో" (*prōtotokos*)[47] ఉన్నారు. ఎవరైతే మరల జన్మించి క్రీస్తునందున్నారో అటువంటి వారి సమూహముతో కూడినది సంఘమైయున్నది. దేవదూతుల పేర్లు గాక మానవుల పేర్లు వ్రాయబడియున్న పరలోక సంబంధమైన గ్రంథములో వ్రాయబడియున్నాయని లేఖనములు తెలియజేస్తున్నాయి.[48] "మన పేర్లు పరలోకమందు వ్రాయబడియున్నవి" గనుక అద్భుతములు చేయు శక్తికన్నా అది ఆశ్చర్యకరమైన సంతోషాన్ని కలిగియుండుటకు ఒక ఆధారమైయున్నదని లూకా 10:20 వివరించుచున్నది.

5. **అందరి న్యాయాధిపతియైన, దేవుని యొద్దకు** క్రైస్తవులుగా మనము వచ్చియున్నాము (వచనము 23బి). సంఘములో తండ్రి యొద్దకు వచ్చియున్నాము, మరియు ఇప్పుడు ఆయన దగ్గరకు నమ్మకమైన ధైర్యముతో చేరుచున్నాము (4:16). నేనే "తండ్రి యొద్దకు మార్గము"ను అని యేసు చెప్పారు (యోహాను 14:6). మనము

దేవుని నొద్దకు వచ్చియున్నాము గనుక, మనము జాగ్రత్తకలిగి పరిశుద్ధమైన జీవితమును గడపవలసినవారమైయున్నాము. అందుచేత ఆయన సంఘములో నిలిచియుండుట వలన అయన సమీపమున నిలువ గలిగినవారమై యుంటాము. మనలను క్రీస్తు ద్వారా దేవుడు తీర్పు తీర్చుతాడు (అపొస్తలుల కార్యములు 17:30, 31). ప్రజలు యేసును తిరస్కరించుటకు లేక ఆయనను పట్టించుకొనకుండునట్లుగా చేయుటకు యేసు తన రక్తమిచ్చి సంఘమును కొనియుండలేదు (అపొస్తలుల కార్యములు 20:28).

6. **సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకు** (వచనము 23c) మనము వచ్చియున్నాము. వీరు క్రైస్తవ దినములకు ముందున్నవారు, ఇప్పుడు క్రీస్తు రక్తము ద్వారా సంపూర్ణులైయున్నారు (9:15; 10:14; 11:40), మరియు మృతులును సజీవులునైయున్న[49] క్రొత్త నిబంధన యుగములోని పరిశుద్ధులు కూడ చేర్చబడియుండవచ్చు. అపొక్లప్టిక్ సాహిత్యములో మృతులను తరచుగా "ఆత్మలు" అని పిలువబడ్డారు.[50] యూదా రచనాకారులు మరణించిన ఆత్మలు నిలువచేయబడిన స్థలమును గూర్చి మాట్లాడారు; అది సర్వసాధారణమైన అర్థమైయున్నది, గనుక ఇక్కడ అదే అర్థమైయుండవచ్చునని మనము భావించాలి. ఈ ఆత్మలకు యివ్వబడిన ప్రస్తుత బహుమానము గూర్చి ప్రకటన 7:14–17 తెలియచేస్తుంది. క్రీస్తు సంపూర్ణుడుగా చేయబడియున్నాడు (2:10) గనుక మనము ఆయనను వెంబడించిన యెడల ఆయన ద్వారా మనము సంపూర్ణులుగా చేయబడ్డాము.

7. చివరకు, **క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైయున్న యేసు నొద్దకును హేబెలు రక్తము కంటె మరిశ్రేష్ఠముగా పలుకు ప్రోక్షణ రక్తమునకు** మనము వచ్చియున్నాము (వచనము 24). మనము యేసు నొద్దకు వస్తున్నాము అనగా సంఘములోని క్రొత్త నిబంధన క్రింద మనము దేవుని యొద్దకు వచ్చుచున్నాము, మన మధ్యవర్తి దేవుని నుండి క్రొత్త నిబంధనను తీసుకొనివచ్చియున్నాడు (9:15–17). పాత నిబంధన ప్రారంభమునకు రక్తము ప్రోక్షింపబడియున్నది (నిర్గమాకాండము 24:6–8), మరియు మన పాపపు అపరాధముల నిమిత్తము క్రీస్తు రక్తము ప్రోక్షింపబడియున్నది (హెబ్రీయులకు 10:22). క్రీస్తు యొక్క రక్తము "హేబెలు రక్తము కన్న శ్రేష్ఠముగా పలుకుచున్నది" ఎందుచేతనంటే దాని యొక్క కృపాసందేశము మరెంతో శ్రేష్ఠమైన విమోచనగా అర్పింపబడుచున్నది. హేబెలు రక్తము న్యాయము కొరకు మాత్రమే మొర్రపెట్టుచున్నది (ఆదికాండము 4:10). క్రీస్తు రక్తము "మరీ శ్రేష్ఠమైన కృపతో" "నిజముగా మాట్లాడుచున్నది" (RSV) లేక "శ్రేష్ఠముగా" (*kreittōn*). ఈ నూతనమైన మరియు శ్రేష్ఠమైన నిబంధన (31:31–34) సారాంశమైయున్నది. మన విమోచనము కొరకు సిలువ మీద యేసు చిందించిన రక్తము లేకుండా క్రొత్త నిబంధన అమలుపరచబడదు (మత్తయి 26:28).

### కడపటి హెచ్చరిక: దేవుని తిరస్కరించు వారికి ప్రమాదము (12:25–29)

**25మీకు బుద్ధి చెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. వారు భూమిమీదనుండి బుద్ధిచెప్పినవానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనక పోయిన యెడల, పరలోకమునుండి బుద్ధిచెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయముగదా. 26అప్పుడాయన శబ్దమ భూమిని చలింపచేసెను గాని యిప్పుడు**

**– నే నింకొకసారి భూమిని మాత్రమేకాక ఆకాశమును కూడ కంపింపచేతును అని మాట యిచ్చియున్నాడు. [27]ఇంకొకసారి అను మాట చలింపచేయబడనివి నిలుకడగా ఉండు నిమిత్తము అవి సృష్టింపబడినవన్నట్టు చలింపచేయబడినవి బొత్తిగా తీసివేయబడునని అర్థమిచ్చుచున్నది. [28-29]అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందుము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు.**

హెబ్రీ పత్రికకు గుండెవంటి ప్రాముఖ్యమైన ఐదవ మరియు ఆకరి హెచ్చరిక హెబ్రీయులకు 12:25–29 వచనములలో ఉన్నది. అది ఆదికాండము 3:7–11 వచనములలో ఉన్నలాంటిదేనని చెప్పవచ్చును (సెట్యూజెంటులో కీర్తనలు 95:7–11లో ఉల్లేఖించబడినది).

2:1–4లలో మొదట వినియోగించనలాగే మరియొక "సులువైన భారమైన" వాదము ఈ వచనములలో కూడ ఉన్నది (2:3ఎ మీద ఉన్న వాఖ్యానమును చూడుము). "చూడుము," *blepō,* అను మాట 3:12లో "జాగ్రత్త కలిగియుండుము" అనే అర్థమునిచ్చు మాట యొక్క అనువాదమైయున్నది ("లక్ష్యపెట్టు" KJV "జాగ్రత్తగా ఉండు" NKJV). ప్రతి పరిశుద్ధుడు ప్రభువు మాటను శ్రద్ధగా వినవలెను – సీనాయి యొద్ద ఇశ్రాయేలీయులు తండ్రియైన దేవునిని విననదానికన్నా శ్రేష్ఠముగా.

**వచనము 25.** ఈ వచనము 10:26–29లో "గొప్పదానికి స్వల్పమైనది" అనే వాదమునకు సంబంధించిన భ్రష్టత్వము చెందుచున్న వారికి కలుగు శిక్షకు పోలికగా ఉన్నది. **మీకు బుద్ధి చెప్పుచున్న వానిని నిరాకరింపకుండునట్లు చూసుకొనుడి** అని మొదటిగా రచయిత హెచ్చరిక చేస్తున్నాడు. మోషే కంటే క్రీస్తే నేడు మాట్లాడుచున్నాడు; మన ప్రభువు హెచ్చరికలు అతి ప్రాముఖ్యమైనవి. మోషే వంటి క్రొత్త ప్రవక్త వచ్చుననే మోషే ప్రవచనము యేసునందు నెరవేర్చబడెను (ద్వితీయోపదేశకాండము 18:15, 18, 19). క్రీస్తునందు ఈ లేఖన వాగ్దానము నెరవేర్చబడియున్నదని పేతురు లేఖనములనెత్తి చూపుతున్నాడు; అతని మాటలు వినని వాడెవడైనా "దేవుని ప్రజలలో నుండి కొట్టి వేయబడి మరియు బొత్తిగా నాశనమవుతాడు" (అపొస్తలుల కార్యములు 3:22, 23; NLT). దేవుడు క్రీస్తును ఆమోదిస్తూ పరలోకమునుండి "ఆయన మాట వినుడి!" అని చెప్పుప్పాడు (మత్తయి 17:5; మార్కు 9:7; లూకా 9:35). నూతన ప్రవక్తయైన దేవుని కుమారుని మాటలను నిరాకరించుటవలన "కొట్టివేయబడుట" అనే ప్రమాదము ఫలితమైయుండును.

ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణ వృత్తాంతములు దేవుని ఆజ్ఞలకు వారు అవిధేయులైనప్పుడు బహుగా శ్రమనొందియున్నారని స్పష్టపర్చుచున్నవి. దేవుని హెచ్చరికలు తీవ్రమైనవని అవి తెలియజేయుచున్నవి. దేవుడు ప్రస్తుతకాలములో తన కుమారుని ద్వారా మనతో మాట్లాడుచున్నాడు (1:2); ఆ విధానములో ఆయన యొక్క వర్తమానములు అపొస్తలు మరియు దైవావేశమువలన వ్రాసిన రచనల ద్వారా మనకు అనుగ్రహించబడుతున్నాయి. వాటి ద్వారా ఇప్పుడు మనము కూడా హెచ్చరింపబడుచున్నాము.

**హెచ్చరించాడు** అనే మాట "మాట్లాడుచున్నాడు" అనే దానికన్నా భిన్నమైనది; అది *chrēmatizō* అను గ్రీకు మాట యొక్క రూపమును కలిగియుండి, అదే మాట

8:5 మరియు 11:7లలో వినియోగించబడినది. అపొస్తలుల కార్యములు 11:26లో అది "పిలువబడియున్నారు" అని అనువదించబడియున్నది మరియు "దైవికమైన బుద్ధిచెప్పుటను" వివరణనిచ్చుచున్నది. దేవుడు ఈ పత్రిక ద్వారా, దైవావేశమువలన కలిగిన వాక్య భాగములో, ఆయన కుమారుని బలి అర్పణను గురించి మాట్లాడుచున్నాడు. మారు మనస్సు పొందటానికి అవసరమైన అనేక హెచ్చరికలు లేఖనములలో ఉన్నాయి (లూకా 13:3; అపొస్తలుల కార్యములు 17:30, 31), వాటి ద్వారా ఇప్పుడు కూడా మనతో దేవుడు మాట్లాడుచున్నారు.

**వచనము 26.** సీనాయి పర్వతము దగ్గర దేవుని **మాట** (శబ్దము) అతి భయంకరముగా ఉండినదై దాని నుండి వచ్చు ప్రతి శబ్దము భూకంపములను సృష్టించియున్నది (నిర్గమకాండము 19:18): **నేనింకొకసారి భూమిని మాత్రమే కాక ఆకాశమును కూడా కంపింపచేతును** అని కీర్తనాకారుడు భూమి యొక్క కంపనము గురించి మాట్లాడుచున్నాడు (కీర్తనలు 68:8; 114:7).[51] ఇక్కడ ఉల్లేఖించబడిన హగ్గయి 2:6, 7లో దేవుడు భూమి ఆకాశమును కంపింపచేయుట మెస్సీయ యుగానికి సూచనయని తెలియజేస్తున్నది. (మత్తయి 24:29; మార్కు 13:25; లూకా 21:26 వచనములలో యేసు ఈ భావనను వినియోగించాడు.) యెషయా 13:13లో సరిగ్గా అదే మాటలు ఉన్నాయి: "... యెహోవా ఉగ్రతకును ఆయన కోపాగ్ని దినమునకును ఆకాశము వణుకునట్లును భూమి తన స్థానమును తప్పునట్లు నేను చేసెదను."[52]

**వచనము 27.** ఈ వచనము హగ్గయి 2:6 నుండి ఎత్తి వ్రాసిన లేఖనమునకు ఒక క్లుప్త వర్ణనగా ఉన్నది. క్రొత్తగా సంభవించే ఈ కంపనములకు సంబంధించిన విషయాలు క్రీస్తు రెండవ రాకడ సమయములో ప్రపంచ క్రమము అస్తవ్యస్తమై వినాశనమునకు లోనవుతుందని కొందరు భావిస్తున్నారు, "మరియు ఆయన వచ్చినప్పుడు భూమ్యాకాశములు పూర్తిగా లయమైపోతాయి (లేక **కదిలించబడతాయి**) అని భావన. ఏదైమైనప్పటికి, హగ్గయి యొక్క ప్రవచనము రెండవ రాకడను వివరిస్తూ ఉన్నది అనే భావాన ఈ వాక్యములోని వాస్తవమైన వివరణను దొంగిలించినట్టవుతుంది – అంటే, క్రీస్తు మొదటి రాకడలో మోషే నిబంధన **తీసివేయబడునను** ప్రవచనమును గూర్చి."[53] హగ్గయి 2:7లోని "సర్వజనముల సంపద" మెస్సీయ మరియు ఆయన రాకడను సూచిస్తున్నది, అది[54] దేవాలయము కొరకు అత్యున్నతమైన మహిమను సాధించగలుగుతుందని స్పష్టమైన వివరణనిస్తున్నది. పాత నిబంధన కదిలించబడుతుంది; భౌతిక ప్రపంచము వలనే అది తీసివేయబడుతుంది. దానికి భిన్నముగా క్రొత్త నిబంధన కదలించబడదు; అది తీసివేయబడదు లేక దాని స్థలములో మరొకటి స్థాపించబడదు.

క్రీస్తు నిత్యమైన, ఆత్మీయమైనవాటిని స్థిరపర్చుటకు వచ్చెను. ఆయన యొక్క నూతన "ప్రపంచము" లోనికి ప్రవేశము ఒక ఆత్మసంబంధమైన జన్మ ద్వారా సాధ్యమగుచున్నది (యోహాను 3:3–5). మన కొరకు దేవుడు చేసిన నిత్యసంకల్పమును సిద్ధింపజేసుకోవాడానికి, మనము విధిగా ఆత్మీయముగా అభివృద్ధి పొందడానికి నిరవధికముగా నడిపించబడుతూ ఉండాలి (2 పేతురు 3:10, 11). **సృష్టింపబడినవి** ఒకనొక దినమున నిత్యమైనవాటికి అవకాశము కలిగించుటకు ఉద్దేశించి కలుగజేయబడెను. **ఇంకొకసారి** అనునది "మరియొకసారి మాత్రమే" అని అర్థమిచ్చుచున్నది, అది దేవుడు భూమిని నాశనము చేయు

సమయము (2 పేతురు 3:10, 11).

కొందరు క్రీస్తు సువార్త ద్వారా కలిగే ప్రపంచ క్రమమార్పు పాత పద్ధతిని తొలగించునని చెప్పి ఈ "కదిలించబడుతుంది" అనే భావాన్ని కేవలము అలంకార రూపముగా చెప్పడానికి ప్రయత్నిస్తారు. మెట్టుకు, పౌలు లోకమును తలక్రిందులుగా చేసియున్నాడా? (అపొస్తలుల కార్యములు 17:6 చూడు KJV.) ఏదేమైనప్పటికి, ఆత్మసంబంధమైన విషయాలు **స్థిరపర్చబడుతూ** ఉండగా, భౌతికమైన విషయాలు కదిలించబడతాయి అని పాఠ్యము యొక్క అంశము తెలియజేయుచున్నది. "సృజించబడిన వస్తువులు" చలించబడే పదార్థములను కలిగియున్నవి, అనగా అవి అబద్ధ మతములు మరియు పౌరసంబంధమైన శక్తుల వంటివని తెలియబడుచున్నవి. "ఆత్మసంబంధమైనవి" నిత్యము **నిలుచున**వి. అందులో దేవుని రాజ్యము మరియు దానికి సంబంధించినవి చెర్చబడియున్నవి.

**వచనములు 28-29.** మనలో ప్రతి ఒక్కరము చలించబడనటువంటి మరియు నిత్యముండునటు వంటి వాటిని పొందవలసిన అవసరతగలవారమైయున్నాము. దేవుని యొక్కయు క్రీస్తు యొక్క **రాజ్యములో** ఆ అవసరతను నెరవేర్చుకొను అవకాశము మనకియ్యబడియున్నది (ఎఫెసీయులకు 5:5). యెరూషలేము గోడలను పగులగొట్టి మరియు త్వరలో రానైయున్న శక్తివంతమైన రోమా ఆధిపత్యమును ఈ చలించబడని రాజ్యమునకు విరుద్ధముగా చేరవచ్చునా, క్రీస్తురాజ్యము నిత్యమైనది మరియు నిరంతరము నిలుచునది. దానియేలు 2:44 మరియు 7:14 ఎన్నటికిని నాశనము కలుగని ఒక రాజ్యమును ప్రవచించుచున్నది. అది దేవుని రాజ్యము, సంఘము, దాని యెదుట "పాతాళ లోక ద్వారములు" నిలువనేరవు (మత్తయి 16:18). నగరము యొక్క అన్ని గోడలు మరియు ద్వారములు నాశనమవుతాయిగాని, మన తండ్రి యొక్కయు, మన రక్షకుడైన యేసుక్రీస్తు రాజ్యము వాటి వలె నాశనము చెందదు.

ఈ పాఠ్యాంశము ఆ రాజ్యము ముందుగానే ఉండవలునని తెలియజేయుచున్నది. ఆ రాజ్యము, సంఘము కలిగియున్న ఆ ప్రజలతోనే కూడియున్నది. అపొస్తలుల కార్యములు 1:3–8లో, చెప్పబడియున్న రాజ్యము అప్పటికింకా, భవిష్యత్తులో ఉన్నది; కాని పెంతెకొస్తు దినము తర్వాత పూర్తిగా ఉనికిలోనికి వచ్చియున్నదని స్పష్టముగా తెలియజేయుచున్నది (కొలొస్సయులకు 1:13; ప్రకటన 1;5, 6, 9). ప్రస్తుతము ఆ రాజ్యము మనుగడలో ఉనికి కలిగియున్నదనే సత్యాన్ని మనము మర్చిపోయి వదులుకోకూడదు.

28బి వచనములో అందువలన అనే మరొక హెచ్చరికను కలిగియున్నాము. మనము పొందుచున్న దేవుని కృపవిషయములోని స్థితిని కాపాడుకొనుటయందు ప్రయాసపడవలసియున్నది. ఇది మరియొక విధముగా "నిశ్చలముగా పటుకొందము" (10:23)అని చెప్పబడిన మాట. ఈ బుద్ధి మాట 12:18లో ప్రారంభమై 10:25లో కూడుకొనుట మానుకొనకుడి అనే అభ్యర్ధనతో చేర్చబడియున్నది. అది 29 వచనములో "నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు రోషముగల దేవుడునైయున్నాడు" అనే ద్వితీయోపదేశకాండము 4:24ను[55] ఉల్లేఖిస్తూ మన దేవుడు అవిధేయతను సహించలేడు అనే విషయాన్ని వివరముగా తెలియజేయుచున్నది.

**దేవుడు దహించుచున్న అగ్నియై యున్నాడు** అనేది పరిశుద్ధ గ్రంథము విడిచిపెట్టకూడని హెచ్చరిక మాటయైయున్నది (చూడు, యెషయా 33:14). అనేక వాక్యభాగాలు "అగ్ని" అనే

భావనను చెప్పుచున్నవి, మరియు వాటన్నిటిని అలంకార రూపమని చిత్రించుట సాధ్యమైనది కాదు. 10:26-29లోని "అగ్ని" అనబడు మాట వాస్తవానికి అలంకార రూపముగా మాత్రమే చెప్పబడియున్నదనుటకు ఏ ఋజువులేదు.

మనము దేవునికి **ప్రీతికరమైన**, ఆమోద యోగ్యమైన **సేవ** చేయుటకు అవకాశము కలిగియున్నాము. "సేవ" (*latreuō*) అను పద రూపము మొదటిగా ఆరాధనలో యాజకుల యొక్క సేవ కొరకు వినియోగించబడినది (8:5), మరియు ఆ మాట సజాతీయమైన క్రియ రూపముగా 13:10లో వాడబడినది. ఆ మాట అదే మాదిరిగా ఇతర ఆరాధికులకు (9:9; 10:2) కూడా వినియోగింపబడినది. ఆ పదము "ఆరాధన"నతో ముడిపడి, అది మరెంతో సాధారణమైన రీతిలో "మతపరమైన విధానానికి సంబంధించిన సేవ" అని అర్థమిచ్చుచున్నది. ఇక్కడ ఇతరులను దృష్టిలో ఉంచుకొని చేస్తున్న పనులకు ప్రాతినిధ్యముగా వాడియుండవచ్చును (13:1-3లో వలె) మరియు ఆతిథ్యము, ఖైదీలకు సహాయము చేయుట, వివాహములను గౌరవించుట, మరియు వ్యభిచారమును మరియు లోభమును విడిచిపెట్టుట, అనే విషయాలకు సంబంధించి సేవా కార్యక్రమముగా వివరించబడియున్నది (13:1-6).

దేవుని పరిశుద్ధత యెడల **గౌరవ భావము మరియు భయము** కలిగియుండుట "కృతజ్ఞతా పూర్వకమైన నమ్మకము మరియు ఆయన కృపకు ప్రేమ పూర్వకముగా స్పందించుట అనేవి పొసగని విషయాలు కావు."[56] దేవుని ఘనత మరియు పరిశుద్ధత పట్ల గౌరవ భావము కలిగియుండుట ఆయనయందు భయభక్తులను చేపట్టుటలో భాగమైయున్నది. "ఈ భక్తి పూర్వకమైన భయము" దేవుడు మన యెడల ఏమి చేయనైయున్నాడో దానిని గురించిన భయము అని పూర్తి భావాన్ని కలిగియున్నది. అగ్ని వలన శిక్షను గురించిన భయము పాపుల యెడల ఆయన కోపమునుబట్టి సర్వశక్తునిపట్ల ఒక భయము వణుకుతో కూడిన గౌరవాన్ని నిశ్చయముగా కలిగిస్తుంది.

దేవుని ప్రతి ఆజ్ఞకు తీవ్రమైన విధేయతను కలిగియుండుట వలన ఒకవ్యక్తి ఒక "చట్టబద్ధమైనవాడు"గా ఉండలేదు. అవసరమైన ఆజ్ఞలని మరియు అందులోని కొన్నిటిని ముఖ్యమైనవి కావని వ్యత్యాసమును చూపించకుండా దేవుని ఆజ్ఞలన్నిటికి ప్రేమతో విధేయతను చూపించడము మన పనియైయున్నది. దేవుడు అంగీకరించు ఆరాధన చేయుటకు మనము సాగిపోవుదుము, అందునుబట్టి అవిధేయులైన వారికి సంభవింపబోయే భయంకరమైన అంతమును మనము తప్పించుకోనగలము.

## అన్వయము

### మనము ఒక పరుగు పందెములో ఉన్నాము! (12:1, 2)

మనము క్రైస్తవ జీవితములో ఆలోచన లేకుండా వృథాశా, ఊరకనేనే తిరుగుతూ సమయాన్ని గడపకూడదు; మనము ఒక పరుగు పందెములో ఉన్నాము దానికి శక్తిని మరియు పట్టుదల అవసరమైయున్నది. మనము దేవుని విడిచిపెట్టి కొట్టుకొని పోయియుండవచ్చును (2:1), కాని మనము ఎన్నడును దేవుని వైపు ఈడ్వబడియుండము; ఆయనకు సమీపముగా రావడానికి ప్రయత్నము చేయడములో ఎదగాలి. "సహనము"

అనగా "పట్టుదల" అని అర్థము.

మనము దానిని కలిగి ఉన్నట్లుయితే మనమందరము విజయులము కాగలము. క్రైస్తవ్యము ఒక ఉద్యోగమునుండి విరమించునటువంటి పని కాదు. క్రైస్తవులు ప్రభువు కొరకైన వారి పనినుండి వెనుదిరగడానికి ఆలోచన చేయరు. బాగా వయస్సు మీద పడిన వృద్ధులు తమ పని అంతటిని కొనసాగించడానికి అనగా వారు చేయగలిగిన పని చేయడానికి సాధారణముగా సర్దుబాట్లు చేసుకుంటారు, ఆ విధముగా చేయడానికి నిబద్ధతతో కూడిన పట్టుదలతో ఉంటారు. క్రైస్తవ పందెపు రంగములో పాల్గోను పరుగు పోటీదారుడు ఇతరులకు సహాయము చేయడానికి కావలసిన మార్గాలను అన్వేషిస్తాడు. మనము మాట్లాడానికి సాధ్యమై నంతవరకు ఎంత సమయము అవసరమైతే అంత సమయము ఇతరులను మారుమనస్సు పొందుటానికి పిలుస్తూ ఉండాలి.

**పరుగు పందెములో పరుగెత్తుట (12:1, 2)**

పందెములో విజయమువైపు పరుగెత్తుతున్న విశ్వాసులైన పరుగు వీరులతో ఉన్నాము అనే సంగతి మర్చిపోయినట్లయితే, మనము తప్పుచేసినవారమై కిరీటమును పోగొట్టుకుంటాము. ఒక విజయవంతమైన పోటీదారుడు తన గమ్యామును మరియు అడుగులను మనస్సులో ఉంచుకొని అంతిమ వరకు పరుగెత్తుతాడు. కాని క్రైస్తవుడు ముగింపు గీతను చెరుకొడానికి ఏ ఒక్కరిని అధిగమించి వెళ్లవలసిన అవసరము లేదు; మనమందరము వివిధ సమయాలలో పంద్యాన్ని ముగిస్తాము, కాని మనము తప్పక పంద్యాన్ని ముగించి తీరాలి.

మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఈ పత్రిక చదివే సమయానికి అలసిపోయి, నిరూత్సాహపడియున్నారు. ప్రతి ఒక్కరు, అతడు లేక ఆమె సరైన దారిలో పరుగెత్తుచున్నారు మరియు మంచిగా పరుగెత్తుచున్నారనే హామి కలిగియుండవలసిన అవసరముంది. అందునుబట్టి ప్రతిఫలముగా రచయిత తెలియజేయునది ఏమనగా, "మీరు చరిత్రలోనే అతిగొప్ప పరుగు పందెములో పరుగెత్తుచున్నారు. తక్కిన పొటిలన్ని కూడ దీని చేత భర్తీ చేయబడియున్నవి. ఒలింపిక్ క్రీడలు ప్రాముఖ్యము లేనివి. నీవు పాల్గొంటున పందెపు రంగము అని పందెములకంటే గొప్పదని గ్రహించినయెడల అందులో పొందే ఆనందము ఏ పంద్యాపు రంగములో నీవు అట్టి ఆనందమును పొందలేవు."

ఈ పంద్యములోని పోటీ దారులు వారిని చిక్కులు పెట్టే ప్రతి పాపమును మరియు ఆంటకములను తొలగించుకోవలసిన అవసరముంది. ఇవి ఒకొక్కరికి భిన్నముగా ఉండవచ్చును. శ్రేష్ఠమైన దానిని దాని స్థానములో ఉంచకుండ పంద్యమును విడిచిపెట్టమని దేవుడు కోరుకొనుట లేదు.

ఎలాగు పరుగెత్తవలనో యేసు మనకు చూపించియున్నాడు. మనము చివరి గీతను దాటున్నప్పుడు "తండ్రి ఇదిగో నీవు నాకు అనుగ్రహించిన పిల్లలు ఇక్కడ ఉన్నారు" (చూడు 2:13), అని చెప్పుటకు యేసు అక్కడ ఉన్నారు. ఆ బహుమానము మీద మనము మన దృష్టిని కేంద్రీకరిస్తూ ఉంటే, యేసు చేసినట్లు మనము చేయగలము. దారి పొడుగున జరిగిన విమర్శలను, శ్రమలను, "అవమానమును తిరస్కరించి" మనము ఎవరి పక్షమున పరుగెత్తు పొటిదారులమో ఎరిగియున్నాము గనుక మన తలలను పైకెత్తుకొని చూడగలగము.

**ప్రతి భారమును విడిచి పెట్టి (12:1, 2)**

ఆటంకములు (భారములు) నానా మార్గాలనుండి వస్తాయి: మన సొంత గృహాలలోని ప్రియమైన వారి నుండి వ్యతిరేకత ఎగతాలి లేక మన ఉద్యోగములనుండి ఆటంకములు సంభవిస్తాయి. నీచమైన భాష మాట్లాడే దుష్ట ప్రజలు మన చుట్టు ప్రక్కల ఉన్నారు. ఇవన్నీ నిజమైన శోధనలే. అపవాదికి అనేక చోట్ల దుష్ట సేవకులున్నారు, తరచుగా వారి ఉనికిని ఊహించలేము. కాబట్టి, నిరంతరము మనలను మనమే సంరక్షణ చేసుకోవాలి. మనకు కలుగు ప్రతి భారమును విడిచిపెట్టు అనగా ప్రస్తుతపు పరిస్థితిని విడిచిపెట్టి మరొక పనిని లేక నూతన స్నేహితులను కనుగొనుట. మొదటిలో, ఈ పందెపు రంగములో ఎలా పరిగెత్తవలనో నేర్చుకొనుట కష్టమైనదిగా ఉండవచ్చు; అయితే ఆయన కాడి సుళువుగాను మరియు బరువు తేలికగాను ఉంటుందని యేసు వాగ్దానము చేసియున్నాడు (మత్తయి 11:28-30).

కొన్ని సమయాలలో శోధనలు లోపలినుండే వస్తాయి. “నేను డబ్బు మాత్రము సంపాదించియున్నట్లయితే అటువంటి శోధనలు తట్టుకొని యుండగలుగుతాను” అని నీవు అనుకొనవచ్చును. ఇప్పటికి నీవు నీవుగా ఉన్నావా? ఈ విధమైన వైఖరి దేవుడు మనతో దైవాదీకృతమైన సంబంధాలు కలిగియున్నాడనే విషయములో విశ్వాస సంబంధమైన కొరత కలిగియున్నట్లుగా సూచిస్తున్నది. “ఈ విధమైన పరిస్థితులలు నాకు లేకుండిన్నట్లయితే, నేనింకా బాగా చేయగలుగుతాను” అని నీవు అనుకుంటే, వాటిలో నుండి బయటకు రావాలి! నీవు పనికిరాని తీర్మానలను చేయడానికి పూనుకొని దేవుని పై సణుగుకొంటూ శ్రేష్ఠమైన పరుగును లేక పందెములో మార్పును చేయలేవు. మనము శ్రేష్ఠమైన వాక్యజ్ఞానమును వృద్ధి చేసుకోవాడానికి ప్రయత్నము చేయాలి, మరియు దానికి విశ్వాస పూరితమైన విధేయతను చూపించాలి. శోధన సంభవించిన ప్రతీసారి యేసు ఆ శోధనలను ఎదుర్కొనుటకు సహాయము పడునట్లుగా లేఖనములను ఉల్లేఖించియున్నాడు. మనము ఆయన మాదిరిని అనుసరించినట్లయితే, మన దైవికమైన జీవితాలు సాతానుని గద్దించును.

**అవమానమును నిర్లక్ష్యపెట్టి (12:1, 2)**

సిలువలోని భయంకరమైన శ్రమను అవమానము ఇంక అధికం చేసింది. ఓడిపోయిన సైనికులకు వారి శత్రువుల వలన పొందిన దెబ్బలకన్నా కొన్ని విషయాలు అధికమైన అవమానమును కలిగిస్తూ ఉంటాయి. అది యుద్ధ విజయము పొందిన వానికి పూర్తిగా లోబడుటకు మరియు సంపూర్ణమైన ఓటమికి సాధారణమైన సూచనగా ఉన్నది. మరియు ఇది సిలువ వేయబడుటకు సిద్ధముగా ఉన్న వానికి చేయబడినది. ఆయన దిగంభరత్వాన్ని (వస్త్రహీనతను) అక్కడ ఉన్న వారందరు చూచునట్లుగా ప్రదర్శింపబడియున్నది. అతని వస్త్రహినతవలన ప్రేక్షకులకు మరియు తదితరమైనవాటికి బహిరంగపర్చబడును. వ్యక్తిగతముగా అధికమైన కలవరము కలుగుచేయు వారిని కొందరు మాత్రమే నిర్లక్ష్యపెట్టగలరు – కాని యేసు అవమానమును పొంది, ఆయన వారి కొరకు ప్రార్థించాడు (లూకా 23:24).

క్రీస్తు “అవమానమును నిర్లక్ష్యపెట్టి”; అది ఆయనకు స్వల్పమైన విషయముగా ఉన్నదని అర్థమిచ్చుచున్నది. త్వరలోనే పరలోకమందున్న తన తండ్రితో పరిపూర్ణమైన సంతోషమును

అనుభవించడానికి ఆయన ఎదురు చూసాడు. పరదైసులో ఉన్న మధ్యంతర కాలములో ఆయన అన్నియుగాలలోనున్న నీతిమంతులందరితో నిశ్చయముగా సంతోషించాడు. సిలువ హింసలను సహించుట వలన, ఆయన పరిపూర్ణమైన అత్యధికమైన శ్రమ ద్వారా, విశ్వాసమునకు సంబంధించిన కార్య సిద్ధిలో మన అత్యున్నతమైన మాదిరిగా ఉన్నాడు.

## "క్రీస్తును ఆలోచించుట" (12:3)

మనము "యేసును ఆలోచించుట" వలన ఆయన జీవితమునుండి నేర్చుకొన్న పాఠాలు మన జీవితాలకు అన్వయించుకొనవచ్చును. ఈ విధముగా ప్రతి దినము మనము చేయుట వలన మన అలసిపోయిన ఆత్మలు విడిచిపెట్టకుండునట్లు కాపాడుకొనగలము. మనము ప్రతి దినము మోయవలసిన సిలువ ఉన్నది, యేసు మార్గములో పరుగు పందెంలో పరుగెత్తుట చెల్లించవలసిన మూల్యమున్నది. కొన్నిసార్లు క్రైస్తవుడు చేయలేని పనిని చేయమని ఉద్యోగం కోరవచ్చు. అమూల్యము సమాజికమైనదైయుండవచ్చు, ఎందుకనగా క్రైస్తవుడు క్రీస్తు అడుగు జాడలనుండి ఈడ్చుకొనిపోవు స్నేహితులను తన కొరకు ఎంచుకొనడు. ఒకడు క్రీస్తును మరియు సాధారణమైన ఆయన సువార్తను అంగీకరించుట వలన తన సొంత కుటుంబస్తులవలన వెలివేయబడియుండవచ్చును కూడా.

"ఇరుకు మార్గము"న కొనసాగడానికి, మూల్యము చెల్లించడానికి అయిష్టతను చూపించే వారికి అంత్యమందు భూమి మీద తన పరుగు పందెము ముగించినప్పుడు యేసు పొందుకొనిన ఆనందాన్ని పొందుకోలేడు. మార్గము సుదీర్ఘమైన్నప్పుడు, మరియు జీవితము అధికమైన శ్రమలలో మునిగియున్నప్పుడు కొందరు "మేలుచేయుటయందు" విసుకుదురు (గలతీయులకు 6:9; RSV). కష్టాలను చిరునవ్వుతో సహించుచూ, మనము ఎవరియందు విశ్వాసము కలిగియున్నామో దానిని ఎరిగి మరియు సువార్తను కాపాడి ప్రకటించుటకు సిద్ధముగా నిలిచియుండుము (ఫిలిప్పీయులకు 1:16; 2 తిమోతి 1:12). దేవుడు నియంత్రణలో ఉన్నాడు. ఆయన పాపానికి, అపరాధమునకు, మరియు అవివేకమునకు విరోధముగా చేయు అంతిమ పోరాటమును విజయాన్ని సాధిస్తాడు (ప్రకటన 17:14).

## "మీరు అలసటపడకయు లేక మీ ప్రాణములు విసుకకయు ఉండుడి" (12:3)

పోరాడుటయందు మనలను అలసిపోజేసిన యుద్ధాలను గురించి థామస్ జి. లాంగ్ చక్కగా వివరించియున్నాడు:

> ... క్రైస్తవుడు విసికి మరియు అలసియుందురు. సడలిన హృదయము మరియు అలసట అధికమైన క్రైస్తవులు. పోరాటమువలన వారు అలసటనొంది, పట్టణములోని సమస్యలతో పోరాటమువలన అలసియుండి, కృతజ్ఞత లేకుండ వెనుకకు తిరిగిపోయి అవసరతలో ఉన్న ప్రజలకు సేవలందించి అలసిపోయియున్నారు ... "ఎవరైతే సంఘము కొరకు విక్రయము" చేస్తున్నారో ఆ ప్రజలను దర్శించుటలో అలసియున్నారు, వారు స్వంత దురలవాటులతో పోరాడుచు అలసిపోయియున్నారు. వారి స్వకీయమైన దురాశలు, వారి స్వకీయమైన కోరికలకు దూరముగా పోరాటము చేయుటలో అలసిపోయి, తన కాడిని దించి మరియు మార్గమంతయు విశ్రాంతిగా ఉండటానికి సిద్ధపడియున్నారు. ఎవరినైన ఒకరిని ఈ రాతినేలను దున్నడానికి ఎందుకు విడిచిపెట్టరు?[57]

పరుగు పంద్యములో అలసటతో పరుగెత్తి పడిపోయి మరణించిన ఒక గ్రీకు పరుగు వీరుని కథ చెప్పబడినది. కాని అతడు నిర్దేశించిన చివరి గమ్యపు గీతను దాటుటకు నిశ్చయించుకొన్నాడు. యేసుక్రీస్తు మాదిరిని అనుసరిస్తున్న మనమందరము దీనిని చేయవలసినవారమైయున్నాము. అంతము వరకు చూపిన సహనము ఆకరికి నిత్య రక్షణ వాగ్దానమును యిచ్చును క్రీస్తు "సహించియున్నాడు" ఆయన విజయుడైనాడు, ఆయన విజయము మనకు ముందుకు కొనసాగడానికి ప్రోత్సాహమునిచ్చుచున్నది.

**హింసను తప్పించుట (12:4)**

అసలు పాఠకులైన హెబ్రీయులకు తార్సువాడైన సౌలువలన కలిగిన హింసనుండి పారిపోయి మరణమును తప్పించడానికి ప్రయత్నించిన తల్లిదండ్రులకు పిల్లలు ఉండియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 8:1-4; 9:1; 22:4). 10:32-34లో వివరించబడిన గొప్ప శ్రమలు ఉన్నప్పటికి ఈ ప్రసంగము వింటున్నవారికి అటువంటి హతసాక్షులైయే ప్రమాదం యింకా రాలేదు. అయితే 12:4లో రాబోయెడి సంభవాన్ని గురించి తెలియజేయుచున్నది. ఈ క్రైస్తవులు, మనుష్యులు చేయగలిగినదంత దేహమును మాత్రమే చంపగలరు అనే విషయాన్ని పునరాలోచన చేయవలసిన అవసరత కలిగియున్నారు (లూకా 12:4; మత్తయి 10:28). "ఏవడును వాటిని నా చేతులనుండి అపరింపడు" (యోహాను 10:28) అని యేసు చెప్పియున్నాడు. మనకు బయటనుండి వచ్చు ఏదియూ మన ఆత్మలను నాశనము చేయలేవు. ఏది ఏమైనప్పటికి, మనము క్రైస్తవ పరుగు పందెములో సరిగా పరుగెత్తనియెడల మన నిత్యమైన ఆశీర్వాదములు పోగొట్టుకొనగలము (గలతీయులకు 5:4, 7).

మనము మనుష్యులకు వ్యతిరేకలము కాము కాని "పాపమునకు విరోధముగా పోరాడుచున్నాము" అనే విషయాన్ని మన మనస్సులలో ఉంచుకోవాలి. మనము నీతివంతమైన జీవితములోను మరియు ఆత్మీయ జీవితమునకు సంబంధించిన బోధలోను విశ్వాస భ్రష్టత్వమునకు సంబంధించిన భయంకరమైన దుష్టత్వమునకును విరోధముగా పోరాటము చేయవలసి ఉన్నది.

**క్రీస్తు కొరకు శ్రమపడుట (12:4-6)**

ఒక క్రమశిక్షణ రాహిత్యపు వాతావరణములో పెంచబడిన వారెవరైతే ఉన్నారో, వారికి ఈ జీవితములో దేవుడు అనుభవించుటకు అనుమతించిన దేవుని క్రమశిక్షణను అర్థము చేసుకొనుటకు కష్టముగా ఉండును. ఏది ఏమైనప్పటికి ఈ పత్రికకు సంబంధించిన గ్రహీతలు, ఆ భావమును సులభముగా అర్థము చేసుకోవలసినవారైయున్నారు.

పోలెండులో కమ్యూనిజము పతనము కాకముందు, ఒక స్థానిక ఉపదేశకుడైన, Walenty Dawidow అను పేరుగల వ్యక్తి అతని సేవా పరిచర్యను గురించి తెలియజేయడానికి అధికారుల ముందుకు పిలువబడ్డాడు. పోలెండులోని సంఘము యొక్క నాయకుడైయున్నాడేమోనని అతనిని వారు అడిగారు. "పోలెండులోని క్రీస్తు సంఘానికి నేను అధిపతినిగాను క్రీస్తు మాత్రమే దానికి శిరస్సైయున్నాడు" అని అతడు ధైర్యముగా ప్రత్యుత్తరమిచ్చాడు. అతడు సహజసిద్ధమైన ఆ సువార్త ప్రకటనను

కొనసాగించడానికి అనుమతించబడ్డాడు. మనము వారికి "సాత్వికముతోను భయముతోను" సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు ధైర్యముతో సిద్ధపడియుండవలసినవారమైయున్నాము (1 పేతురు 3:15) – మనము శ్రమను అనుభవించుటకైనను సిద్ధపడియుండాలి. ఆత్మసంబంధమైన జీవితమును గురించిన సత్యమును బోధించాలి: సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింస పొందుదురు (2 తిమోతి 3:12).

దేవునిని ఆనందింపజేయడానికి మరియు విధేయతను కలిగియుండడానికి ఏదో ఒక విధమైన శ్రమను అనుభవించుటకు సిద్ధపడియుండవలసినవారమైయున్నాము. దేవుడు తన బిడ్డలను దండించును, మరియు ఇతరుల ద్వారా కూడా శిక్షించడమనునది రావచ్చును. ఎవడైన ఒకడు మన భావాలను విమర్శించి గాయపరుస్తుండగా అట్టి వానితో మనము ఎలాగు వెళ్ళగలము? మనము వెళ్ళిన మార్గములోనే ఇతరులను మనకు అనుకూలముగా ప్రతిస్పందించునట్లు చేయుట మన జీవిత గురియైయుండకూడదు గాని, దేవుడు ఆశించుచున్న ఆయన మార్గములో ఆయనకు స్పందించేలా చేయుట మన గురియైయున్నది. ఇతరులవలన మనకు సంభవించిన గాయముల విషయములో దేవుడు వ్యవహరిస్తాడు మరియు ఇతరులకు మనము కలుగుజేసిన గాయముల విషయమై మనలను క్షమిస్తాడు. క్రీస్తు "సహించాడు" అలాగే మనము కూడా సహించవలసియున్నది (12:3).

**దండనవలన కలుగు ప్రయోజనములు (12:7-11)**

శిక్షింపబడుట అనునది మూడు ఉద్దేశములను కలిగియున్నది: అది మన తప్పిదములను సరిదిద్దును, మన విశ్వాసమును బలపర్చును, మరియు మన నిత్యత్వపు శ్రేయస్సును వృద్ధిపర్చును.[58] ఈ జీవితములో విజయులమైయుండుటకు మరియు తృప్తిగా ఉండటానికి మనము కోరుకొనే ప్రతీ దానిని పొందియుండవలసిన అవసరత మనకు లేదు (మత్తయి 6:25-34). దండించబడడానికి మనము ప్రార్థించవలసిన వారమైయున్నాము, గాని కొన్నిసార్లు మాత్రమే మనమాలాగు చేస్తాము. "మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు," అని పౌలు చెప్పినది బహుశా ఒక కారణమైయుంటుంది (రోమీయులకు 8:26). ఆత్మీయముగా బలపడే విషయములో మనము వృద్ధి చెందటానికి ఉపయోగపడే వస్తువుల కొరకు ప్రార్థించుటకు మనము నేర్చుకొనవలసినవారమైయున్నాము. అవసరార్థముగా వాటిని మనము కోరవలసినవారము కానప్పటికిని, నేర్చుకొనవలసినవారమైయున్నాము. దేవుని దండనను మనము లక్ష్యపెట్టకుండా ఉన్నట్లయితే, ఆయన మనలను మరలా, మరలా దండిస్తాడు.

బాధింపబడటమనేది దేవుని కోపానికి ఒక సూచన కాదని చెప్పే విషయములో ప్రపంచ మతముల మధ్య ఏకైక వాస్తవ మార్గము క్రైస్తవ్యమైయున్నది. అత్యధిక మతములు బోధించేదేమిటంటే, ఎవడైతే తన దైవాన్ని శాంతింపజేస్తాడో వాడు బాధనొందడు అని. కాని వీటికి వైవిధ్యముగా పాత క్రొత్త నిబంధనలు రెండూ కూడా, శ్రమ అనేది మానవులను పవిత్రపరుస్తుందని మరియు పరిశుద్ధపరుస్తుందని బోధిస్తున్నాయి. 11వ వచనము దీనినే "క్రమశిక్షణ" అని వివరిస్తూ ఉన్నది. బాధించబడుతున్నప్పుడు అది దేవుని దగ్గరనుండి వచ్చిన దండన అని ఏ విధముగా మనము గ్రహించి నిర్ధారణ చేసుకొనగలము? మనము తెలుసుకోలేము, ఎందుచేతనంటే వ్యక్తిగతమైన ప్రత్యక్షతలు నేడు మనకు ఇవ్వబడలేదు.

క్రమశిక్షణవలన కలుగు ప్రయోజనములు ఆ బాధలకు ఉన్నాయని మనము సాధారణముగా అంగీకరించవలసియున్నది. కొంత కాలము గతించిన తర్వాత పునరాలోచన చేసినప్పుడు, ఏ విధముగా శ్రమలు మన ఆత్మీయ శ్రేయస్సును మెరుగుపర్చడానికి పనిచేసాయో గ్రహించగలుగుతాము. ప్రతి సమయ సందర్భములోను దేవుడు మనతో ఉన్నాడు అని, నిశ్చయముగా మనము తెలుసుకొనగలము.

**అక్రమమైన దండన (12:9-11)**

"బెత్తము ప్రక్కనపెడితే పిల్లవాన్ని నాశనం చేస్తాము" అనేది బైబిలు వాజ్ఞ్మాలము కాదు. కాని "నీ బాలురను శిక్షించుట మానుకొనకుము, బెత్తముతో వాని కొట్టిన యెడల, వాడు చావకుండును బెత్తముతో వాని కొట్టిన యెడల పాతాళమునకు పోకుండా వాని ఆత్మను నీవు తప్పించెదవు" అని అది వివరణనిచ్చుచున్నది (సామెతలు 23:13, 14). ఒక ప్రతికూలమైన తండ్రి దీనికి చాలా దూరము వెళ్ళగలడు మరియు దానిని బైబిలు ఖండిస్తున్నది (సామెతలు 19:18) ఏ విధముగా తన బిడ్డను ప్రోత్సాహించాలో మరియు ఏ రకముగా ప్రభావితమయ్యే రీతిలో శిక్షించాలో ఒక మంచి తండ్రికి తెలియును. ఏ తండ్రి అయితే సరియాన విధానములో శిక్షిస్తాడో అదే విధముగా తన బిడ్డకు అనేకమైన ప్రేమ పూర్వకమైన అభినందనలు కూడా ఇస్తాడు. ఒక క్రమశిక్షణా లోపము, నేరానికి మరియు అపరాధమునకు నేటి సమాజమును నడిపిస్తుంది.

**"క్రమశిక్షిణ మహాదండన కారాదు" (12:9-11)**

"దేవుడు తన బిడ్డను శిక్షిస్తాడు, కాని అతన్ని దండించడు, ఆయన ఆ విధముగా చేయలేడు" అని కాల్వనిజపు సిద్ధాంతాలను నమ్మేవారు ఈ విధముగా చెప్తూతారు. దేవుని ప్రేమ మరియు కనికరము చేత జీవించేవాడు (రోమీయులకు 8:33లో చెప్పబడినట్లుగా) దండన "నరికివేయుననే" (రోమీయులకు 11:22) విషయాన్ని ఉపేక్షింతురు. "కృప అన్నింటిని జయిస్తుంది" అని చెప్పడము అంటే, 6:4-6 మరియు 10:26-29లో హెబ్రీ పాఠ్యాంశాన్ని మరియు దాని బోధనను వక్రమార్గములోనికి మళ్ళించినట్లవుతుంది.

దావీదు తన పాపమునుండి క్షమించబడ్డాడు, కాని ఇంకను తన పాపానికి పర్యావసానముగా వచ్చిన కష్టాల చేత అతడు శిక్షననుభవించాడు (2 సమూయేలు 12:11-15; గలతీయులకు 6:7). అతని బిడ్డచనిపోయాడు, అమ్నోను తామారును చెరిచి పాడుచేసాడు, అబ్షాలోము అమ్నోనును చంపాడు, అబ్షాలోము దావీదును సింహాసనమునుండి పారద్రోలాడు మరియు ఆ తర్వాత చంపాడు.

నమ్మకమైన అనేకమంది పరిశుద్ధులు బహుగా శ్రమననుభవించినట్లుగా కనిపిస్తారు, మరియు కొందరైతే విధేయులైయున్నారు ఎందుచేతనంటే శ్రమవారిని పూర్తిగా విధేయులనుగా చేసినది. నీకు శ్రమపడే కాలము వస్తూ ఉండవచ్చును. నీతిమంతుల మీద సూర్యుడు ఎల్లప్పుడు ప్రకాశించడు; అమాయకులు మరియు అపరాధులు కూడా ఈ జీవితములో శ్రమనొందుతూనే ఉంటారు. త్వరలోనే లేక కొంత కాలమైన తర్వాతనో ఈ లేఖనభాగాలు ప్రతి ఒక్క వ్యక్తికి అన్వయింపబడతాయి. దేవునికి పాపరహితుడైన ఒక కుమారుడున్నాడు, కాని శ్రమపొందని కుమారులు ఎవరు లేరు.

**సంతోషము మరియు క్రైస్తవ్యము (12:11)**

కొన్ని మతసంబంధమైన వర్గాలకు సంబంధించిన సభ్యులు, ప్రభువునందు వారెంత సంతోషముగా ఉన్నారనే దానిని గురించి చెప్తూ ఉంటారు. వారు జీవితాన్ని అత్యంత సంతోషభరితముగాను మరియు స్వేచ్ఛాయుతమైనదిగాను చేసుకొంటున్నారు. వాస్తవముగా మన ప్రభువు మనము “దీవించబడినవారము”గా (మత్తయి 5:3-11) ఉండాలని ఆశిస్తూ ఉన్నాడు, దీనిని కొంతమంది “సంతోషముగా ఉండుట” అని వాఖ్యానిస్తారు, అయితే ఆ భావము కొంత సమీపముగా ఉంటున్నట్లుగా కనిపిస్తుంది. అది తన యొక్క జీవితములో ఏ దండన, విచారము లేక బాధలు బరువులు లేని జీవితానికి సూచనగా ప్రదర్శించే ఒకని పెదవుల మీద చెరగని చిరునవ్వులా ఉండాలని భావించే తప్పుడు సిద్ధాంతము మరియు ఒక మిడిమిడి జ్ఞానమై ఉన్నది. అటువంటి ఆలోచనకు సంబంధించిన ప్రలోభాలకు లోనయిన కొన్ని సంఘాలు “మేము ఎల్లప్పుడు ఉత్సాహముగా ఉన్నాము” అనే భావాన్ని సంతరించుకొని సంఘాన్ని సంతోషముగా ఉంచడానికి మరియు ఇంకా అనేక మంది సభ్యులను అకర్షించడానికి ప్రలోభపెడుతున్నాయి. ప్రజలు వారు సంతోషముగా లేనప్పుడు కూడా సంతోషముగా ఉన్నట్లు నటిస్తూ తమ్మును తాము మోసం చేసుకుంటున్నారు.

ఆత్మ విషయమైన మన దీనత్వము మరియు దాని గురించిన దుఃఖము యొక్క తెలివిని పొందిన తర్వాత నిజమైన ధన్యత లభిస్తుంది (మత్తయి 5:3, 4). మన సిలువను భరించుటను గూర్చిన జ్ఞానము పొందిన తర్వాత ఆ ధన్యత లభిస్తుంది (మత్తయి 16:24). ప్రస్తుతానికి మనము దుఃఖించవలసిన వారమైయున్నాము: “ఇప్పుడు నవ్వుచున్న వారాలారా మీకు శ్రమ, మీరు దుఃఖించి ఏడ్చుదురు” (లూకా 6:25బి). దేవుని అనుమతి వలన మనము పొందే శిక్ష అంతటితో కొన్ని సార్లు కొద్దిపాటి ఆనందాన్ని మనము పొందుకొనుచున్నాము. అటువంటి పరిస్థితిలో ఒక విధమైన మోసకరమైన అహంకారము కూడా ఉంటుంది. వారు దుఃఖముఖులైయున్నట్లుగా కనిపించుట ద్వారా ఎంతో భక్తిపరులుగా కనిపిస్తున్నట్లు కొంతమంది తలంచుచున్నారు, కాని అది ఏ విధముగాను నిజమైన క్రైస్తవ్యము కాదు.

“సమస్త శిక్షయు ప్రస్తుతము దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు” (హెబ్రీయులకు 12:11), గనుక మనము సంతోషంగా కనిపించాలని తలంచుచున్నాము. మనము పరిపూర్ణమైన నీతిమంతులుగా ఉండగలిగినట్లయితే, దేవుని యొద్దనుండి దీనిని మనము ఆశించవచ్చును, అయితే ప్రస్తుత తాత్కాలిక శ్రమనుండి గొప్ప ఆత్మీయ మేలు వస్తుందని ఆయనకు తెలియును.

మన శ్రమ దేవునినుండి ప్రతిఫలములను తీసుకొనవచ్చునని గ్రహించుట ద్వారా అత్యధికమైన సంతోషము వచ్చును మరియు పొందబోవు నిత్యమైన ఆనందముతో పోల్చినప్పుడు శ్రమ సులకనమైనదని గ్రహించుకొనుచున్నాము (2 కొరింథీయులకు 4:16, 17). మన చుట్టు ఉన్న లోకము మరియు మన జీవితాల చుట్టు విస్తరించిన “ఘోరమైన పాపపు” (“అపరిమితమైన పాపము” ASV) కార్యముల మధ్య నివసిస్తున్నాయి (రోమీయులకు 7:13). ఈ అడుగు వేయకుండా తదుపరి అభివృద్ధికరమైన సంతోషకరమైన రక్షణ మనది కాలేదు. ధన్యతలలో యేసు మరే విషయముకన్నా “దుఃఖము”ను చేర్చడం అంత ఆశ్చర్యమేమి కాదు (మత్తయి 5:4).

విచారములు మరియు నష్టాలను గురించి దుఃఖించుటను ఒక బలహీనతగా

లెక్కించవలసిన అవసరత లేదు. మనము దుఃఖిస్తున్నాము, కాని "నిరీక్షణ లేని ఇతరుల వలె మనము దుఃఖించడము లేదు" (1 థెస్సలొనీకయులకు 4:13). విధేయులైన పిల్లలవలె మరింత మరింతగా ఎదుగు నిమిత్తము పొందే శిక్షవలన కలుగ బాధను తెలుసుకొనుట ఒక బలహీనత కానేకాదు. ప్రతిఫలమును పొందుకొనడానికి ఎవరైతే శ్రమపడుతున్నారో మరియు దాని వలన శిక్షింపబడియున్నారో, వారికి సంతోషము వెన్నంటియున్నది.

పరస్థితిలు ఎల్లప్పుడు ఒకే రీతిగా ఉండవు అనేదే సమస్య. మన ప్రస్తుతపు శ్రమ ఒక సంతోషభరితమైన జీవితము మరియు ఉత్సాహపూరితమైన వాతావరణములోనికి మళ్ళుతుందని హెబ్రీ రచయిత చెప్పలేదు, గాని "సమాధానకరమైన ఫలము"ను పొందుకొనడములో అది సత్ఫలితాన్నిస్తుంది (12:11). మన యొక్క పరీక్షించబడిన మరియు సాధకము చేయబడిన విశ్వాసము ద్వారా ఒక నిశ్చలమైన సమాధానపు నిశ్చయత (అభయము) మనకు లభిస్తున్నది. అది ఎంత మాధుర్యమైన ఫలతమో! అప్పుడు, విశ్వాసము చేత మన శ్రమలు ఆ సమాధానముతో జోక్యము కలిగించుకొనకుండునట్లు మనము సమస్యలను నిరోధించుదుము.

## ఈ లోకములోని మూడు రకాలైన సంబంధాలు (12:14-17)

క్రైస్తవుడు మూడు అమూల్యమైన సంబంధాలను వెంటాడవలసియున్నదని పాఠ్యాంశము తెలియజేయుచున్నది. మొదటిగా, దేవునితో *"పరిశుద్ధపరచబడుట"*ను గురించిన సంబంధాన్ని మనము కలిగియుండవలసియున్నది (వచనము 14). దేవుడు మాత్రమే పరిపూర్ణతగల పరిశుద్ధుడు, ఆయనతో కూడ గల సంబంధమునకు ఇది సారాంశమైయున్నది. "పరిశుద్ధపర్చబడుట" అనునది "పవిత్రపర్చుబడుట" అను భావనను ఇచ్చుచున్నది. "వేరైనది," "ప్రత్యేకించబడిన" లేక "పరిపూర్ణమైనది" అని అర్థమిచ్చుచున్నది. "నేను పరిశుద్ధుడనైయున్న ప్రకారము మీరును పరిశుద్ధులైయుండుడి" (1 పేతురు 1:14, 15)[59] అను ఆజ్ఞ బైబిలులో అత్యంత కష్టమైనది. ఏ విధముగా మనము పరిశుద్ధులము కాగలము? మన జీవితాలను దేవుని చిత్తమునకు పూర్తిగా లోబరచడము ద్వారా మనము పరిశుద్ధులము కాగలము.

రెండవదిగా, ఇతరులతో సమాధానము కలిగియుండడానికి *ప్రయాసపడవలసిన వారమైయున్నాము* (వచనము 14). మనము క్రీస్తు వెలుపల ఉన్న వారితో గల మన సంబంధాలు వారిని ఆయన దగ్గరకు తీసుకొని రావడానికి దోహదపడతాయి (చూడు రోమీయులకు 12:18). ఒక వివాదమునకు ఇద్దరు కావాలి; అయితే సమాధానము కొరకు కృషి చేసినట్లయితే వ్యర్థమైన వివాదాలలో మనము తలదూర్చనివారమైయుంటాము. పెద్దలలో కనీసము ఒక్కరైనా సమాధానము విషయమై అక్కరగలవారిగా ఉండవలసియున్నది. ఏమైనప్పటికి ప్రతిపెద్ద – మరియు ప్రతి క్రైస్తవుడు రాజీపడకుండా దేవుని గూర్చిన సత్యము కొరకు నిలువబడవలసియున్నది; ఒకడు తప్పిపోయినవారియెడల గొప్ప అక్కరగలవారైయుంటూ సత్యమును ప్రేమించవచ్చును.

మూడవదిగా, *సాటి క్రైస్తవులు* "దేవుని కృపకు దూరమైన వారుగా" ఉండకుండునట్లు మనము వారికి సహాయము చేయవలసిన అవసరత ఉన్నది (వచనము 15). ఇతర క్రైస్తవులు భారమును భరించినట్లుగా మనము వారికి సహాయపడవలసియున్నది (గలతీయులకు

6:2). దేవుని ప్రజలుగా మన విజయము ఈ మూడు విధములైన సంబంధాల మీద ఆధారపడియున్నది.

**ఏశావు, ఒక అనైతిక మరియు పాపిష్ఠి మనిషి (12:15-17)**

ఏశావు ఒక నిర్దేవుడైన వ్యక్తియైయున్నాడు, ఎందుచేతనంటే ఒక భౌతికమైన చిన్న ఊరటను పొందుట కొరకు తన ఆత్మసంబంధమైన దానిని వదులుకున్నాడు. హెబ్రీ క్రైస్తవులు శ్రమలు ఎదుర్కొనే విషయములో వారియొక్క అసౌకర్యాన్ని సులభతరము చేసుకొనుటకు దేవుని వాగ్దానమును విడిచిపెట్టే అంచునకు చేరుకొనియుండవచ్చును.

అదే విధముగా ఏశావు సుస్పష్టముగా, అవినీతిపరుడైయున్నాడు (ఒక వ్యభిచారి; NKJV). అతని దురాశ నిరవధికముగా దిగజారిపోయే మార్గానికి నడిపించింది. "నీవు వ్యభిచారించవద్దు" (నిర్గమకాండము 20:14) దేవుని ఆజ్ఞ మోషే సీనాయి పర్వతము మీదికి ఎక్కకముందే అమలులో ఉన్నది. "వ్యభిచారమ"ను అక్రమమైన ఎలాంటి లైంగిక ప్రక్రియతో కూడిన పాపమును ఏదియూ సమర్థించలేదు. ఆ చెడ్డ ఆచారాన్ని ఖండించుటకు "*porneia*" అనే పదము వాడబడినది. అన్ని రకములైన లైంగిక చెడుతనమును ఈ పదము సూచిస్తున్నది: వేశ్య సాంగత్యము, వావివరసలులేని లైంగికత్వములు, సలింగ లైంగికత్వము, వివాహ బంధమునకు బయట జరిగేవన్నియు ఇమిడియున్నవి. కొన్ని తర్జుమాలు *porneia* అను మాటను "లైంగిక అవినీతిని" లేక కేవలము "అవినీతి" స్థితిని సూచించుటకు ఉపయోగించారు. బైబిలు నిఘంటువు "అక్రమమైన లైంగిక సంభోముగా" నిర్వసించినది. KJVలో ఇరవై కంటే ఎక్కువ సార్లు "వ్యభిచారము"గా అనువధించబడియున్నది. NASB బైబిలు దానిని "జారత్వము" అని మత్తయి 5:32లో మరియు "దుర్నీతి" అని మత్తయి 19:9లో అనువదించియున్నది.

"కాని రెండు పక్షములవారు సమ్మతించుచున్నారు" అని చెప్పుట వలన కొందరు తమ అవినీతిని సమర్థించుకొంటున్నారు. ఒక అవినీతిపరుడైన ఉద్యోగి ఒక దొంగతో సమ్మతిస్తూ బ్యాంకును దోచుకోవడానికి సహకరిస్తున్నట్లయితే అటువంటి క్రియ నీతి క్రియ అని అనబడదు. వ్యభిచారము జరుగుతున్నప్పుడు ఎవరో ఒకరు అన్ని వేళలలా మోసపరచబడుతూనే ఉంటారు. అది ఒక వాస్తవముగా పౌలు తెలియజేసాడు (1 థెస్సలొనీకయులకు 4:3-8). ఏ పక్షమువారు కూడా మేము నష్టపర్చబడలేదు అని భావించినప్పటికి దేవుడు ఒక నిజాయితీగా ఉండవలసిన ఆత్మను పోగొట్టుకొంటూ ఉంటాడు. అటువంటి పాపము ఒకవ్యక్తిని అతని మిగిలిన జీవితమంతా అవిటివానిగా చేస్తుంది, మరియు ఉన్నతమైన స్థాయికి ఎదగడములో అతడిని నిరోధిస్తుంది, అతడు రాజ్య ప్రవేశము పొంది ఉండవచ్చుగాక కాని అతడు దేవుని చేత పూర్తిగా క్షమింపబడగలిగి ఉన్నప్పటికిని ఇది నిజము, ఎందుచేతనంటే దావీదు యొక్క వృత్తాంతములో ఇది పూర్తిగా ప్రదర్శితమైనది క్షమించబడినప్పటికిని పాపపు దోషాన్ని భరించక తప్పలేదు (చూడు 2 సమూయేలు 12). యోసేపు వ్యభిచారము ఒక పాపముగా గుర్తించాడు మరియు వెంటనే పోతీపరు భార్య యొద్దనుండి పారిపోయాడు (ఆదికాండము 39:9). లైంగిక పాపము దేవునికి వ్యతిరేకమైనది, ఒకని శరీరానికి కూడ వ్యతిరేకమైనది (1 కొరింథీయులకు 6:18), సంఘానికి వ్యతిరేకమైనది, వివాహ నిబంధనకు వ్యతిరేకమైనది, మరియు

అది నాశనకరమైనది గనుక దేవుడు దాని విషయమైన పరిత్యాగ పత్రికను కూడా అనుమతించుచున్నాడు (మత్తయి 19:9). అది ఒక జాతి యొక్క సంక్షేమానికి వ్యతిరేకమైన పాపమైయున్నది మరియు ఒకని స్వంత ఆత్మకు వ్యతిరేకమైయున్నది (సామెతలు 6:32).[60]

**ఏశావు మారుమనస్సు పొందగోరి కన్నీళ్ళతో వెదికాడు (12:17)**

ఏశావు వేదనతో దుఃఖించి ఉండవచ్చును, కాని అతని యొక్క విన్నపములకు ఏ విధమైన ప్రత్యుత్తరము దొరకలేదు. ఈ వ్యత్యాసాన్ని యేసుతో పోల్చి చూడు, గెత్సెమనె తోటలో సహాయము కొరకు ప్రార్థించినప్పుడు (లూకా 22:44) ఆయన "భయభక్తులు కలిగియున్నందున అంగీకరింపబడెను" (హెబ్రీయులకు 5:7). యేసుని ప్రార్థనను దేవుడు విన్నాడు (మరియు జవాబిచ్చాడు). ఏశావు మరియు యేసు ఇద్దరూ కూడా కన్నీటితో ప్రార్థించారు; కాని యేసు తన ప్రార్థనకు సమాధానమియ్యగల సర్వశక్తుడైన తండ్రికి అత్యధికమైన గౌరవముతో యాచనలు సమర్పించాడు, కాని ఏశావు తన స్వార్థ పూరితమైన స్వంత కోరికలనుబట్టి ఏడ్చాడు. "కొన్ని సందర్భాలలో నా ప్రార్థనలు ఎందుకు అంగీకరించబడలేదు?" అను ప్రశ్నకు ఇది సమాధానమైయుంటుంది (యాకోబు 4:2, 3 చూడుము).

**ఉరుముల ధ్వని అగ్ని, గాఢాంధకారము మరియు తుఫాను (12:18-21)**

భీతిని గొల్పెడు దృశ్యాలు మరియు గొప్ప ధ్వనులు సీనాయి పర్వతము దగ్గర సంభవించాయి. ఇవన్నీయు కూడా ఆ దినమునుండి ప్రజలు దేవుని మాటలను వినుటకు ప్రేరేపింపబడునట్లు ఉద్దేశించబడియున్నాయి. ఉరుముల ధ్వని, మండుచున్న అగ్ని, గాఢాంధకారము మరియు భయంకరమైన గాలి మరణ భయమునకు దగ్గరకు తీసుకొనివెళ్ళాయి. పాత నిబంధన "మరణకరమైన సేవ" అని పిలవడములో ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు (2 కొరింథీయులకు 3:7)! ఈ దృశ్యము అంతయు పాపమువలన మరణము సంభవిస్తుంది అని ప్రదర్శించుతున్నది. కడకు మోషే కూడా చలించిపోయాడు (వచనము 21).

ఈ గాఢాంధకారమును మరియు శిక్షనంతటిని తన హెబ్రీ పాఠకులకు తెలియజెప్పడములోని రచయిత యొక్క ఉద్దేశము ఏమైయుంటుంది? యూదులు (తమ పితరుల ద్వారా) సీనాయి కొండ దగ్గరకు వచ్చిన దానిని మరియు క్రైస్తవులు క్రీస్తులోనికి వచ్చిన దానిని పోల్చి రచయిత చూపిస్తూ ఉన్నాడు. పరిపక్వత చెందని ఆత్మీయ స్థితికి సంబంధించిన ప్రారంభ కాలములో పాపాన్ని గురించి దేవుడు నొక్కి చెప్పాడు మరియు దాని పర్యవసానములను గురించి కూడా విశదపర్చాడు (గలతీయులకు 3:19) క్రొత్త నిబంధన ప్రత్యేకమైనది.

పాత నిబంధన ఇవ్వబడుతున్న సమయములో బాహ్య రూపమైన ప్రత్యక్షతలు ఆ నిబంధనకు సంబంధించిన సంతృప్తికరమైన ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తున్నాయి – అవి ప్రజలకు పాపాన్ని గురించి తెలియజేయడానికి, అది ఏ విధముగా పని చేస్తుదో, మరియు దానిని ప్రజలు ఎలాగు తొలగించుకోగలరు. దేవునికి ఏ విధముగా విధేయతను చూపించాలో అనునది పాత నిబంధన యొక్క ప్రధానమైన ఉద్దేశమైయున్నది; ఏ

విధముగా క్రీస్తుకు విధేయత చూపించాలి అనే దానిని ప్రదర్శించడమే క్రొత్త నిబంధన యొక్క ప్రధానమైన గురియైయున్నది. "క్రీస్తు నొద్దకు నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడైయున్నాడు" అన్ని సంఘాలకు సంబంధించిన అన్యజనులలో నుండి సభ్యులైనటువంటి వారికి పౌలు చెప్పుచున్నాడు (గలతీయులకు 3:24). అది ఆశ్చర్యమును కలిగించు సత్యము: దేవుని మొదటి నిబంధననుండి క్రీస్తు యొద్దకు ఎలా రావాలి అనేది మనము నేర్చుకొంటున్నాము! పాతనిబంధన దేవునియందలి భక్తిపూర్వకమైన భయాన్ని వివరిస్తుంది, అవిశ్వాసులైన ప్రజలకు ఆయన ఏమిచేసాడో మరియు మనము కూడా అవిశ్వాసులమైతే మనకు ఆయన ఏమి చేయగలడో కూడా తెలియజేస్తున్నది. ధర్మశాస్త్రము దాని ఉద్దేశానికి సమర్థవంతమైనది, కాని దానిని అధిగమించిన దానిని మనము కలిగియున్నాము.

### మన దేవుడు భయంకరుడైన దేవుడైయున్నాడు (12:18-24)

ఆ పర్వతము చుట్టూ ముట్టియున్న భీతిని గొల్పెడు గాఢాంధకారము, ప్రకాశమానమైన ఉరుముల ధ్వని ఎటువంటి ఆత్మనైనా భయకంపితము చేయడానికి చాలినంత భయంకరముగా ఉన్నది. అప్పుడు సంభవించిన భూకంప చలనము అత్యంత భీతిని గొల్పెడు మరియు భయకంపితులను చేసే ప్రజానుభవమైన సంఘటనలలో ఒకటియైయున్నది. ఎక్కడికైన వెళ్ళడానికి, ఎక్కడైనా దాగు కోవడానికి, మరియు దానిని నిరోధించడానికి గాని వీలు లేని పరిస్థితి అక్కడ ఉన్నది. భూకంపములు వంటి ప్రమాదములను గురించి అవి దేవుని కార్యములైయున్నవని పూర్వికులు ఆలోచించినందుకు ఆశ్చర్యపడవలసిన పనిలేదు! భరింపలేని బూర ధ్వని శబ్దము, తుఫాను మరియు ఏ ప్రాణి కూడా ఆ పర్వతమును ముట్టుకొనకూడని అత్యంత భయంకరమైన పరిస్థితి ఆవరించియున్నది. "నేను బహు భయముతో వణుకుతున్నాను" అని మోషే కూడా చెప్పియున్నాడు (వచనము 21).

ఇదంతా ఎందువలన సంభవించియున్నది? దేవుని యెడల మరియు ఆయన చట్టముల పట్ల ఒక గౌరవాన్ని కలుగజేయడానికి పాపానికి విరోధముగా ఆయన యొక్క భయంకరమైన తీర్పులు ప్రజలు తెలుసుకొనునట్లు చేయడానికి మరియు ఆయన ఆజ్ఞలకు పూర్తి విధేయతను చూపించుటలో ఒక భయమును కలుగజేయడానికి సంభవించియున్నది. దీనిని నశించినవారు అర్థము చేసుకొనినప్పుడు దేవుని శిక్షను గురించిన భయము అధికమగును. వారియొక్క జీవితాలలో చివరి దశకు చేరువగు వరకు ఆ భయము కలిగి నడవ గలుగుతారు. దేవుని యొక్క ఉనికిని గురించి తప్పుడు భావన కలిగిన నాస్తికులు అనేకమంది చావుకు సిద్ధమైన వారు భయముతో చలించిపోయి దేవుని సన్నిధిన వణుకుతారు. ఎవరైతే మార్పులేని తమ స్వంత అభిప్రాయలతో కఠినపరచబడియుంటారో సంవత్సరములతరబడి పాపము చేత మోసపరచబడి జీవిస్తున్నారో వారు చావుకు సమీపముగా వెళ్ళుట చూసినప్పుడు మార్పు చెందడానికి ఒక అవకాశముగా ఇటువంటిది సంభవించియున్నది. జీవముగల దేవుని చేతిలోపడుట భయంకరము (10:31).

### మనము క్రీస్తు నొద్దకు ఆయన సంఘము నొద్దకు వచ్చియున్నాము (12:22-24)

హెబ్రీ క్రైస్తవులు కళ్ళతో దృష్టించలేని లేక చేతులతో స్పృశించలేని ఏ విధమైన

భయాన్ని కలిగించని ఆత్మసంబంధమైన పర్వతమునకు వచ్చియున్నారు. దేవుని ఎదుటకు వచ్చుటకు మనము ఏ విధముగానైను భయపడవలసిన అవసరములేదు (4:15, 16). క్రీస్తునందు ఉన్నటువంటి ఏ మహిమ యొద్దకు మనము వచ్చియున్నామో అది పూర్తిగా ఊహించలేనటువంటిది. దేవుని రాజ్యము నిశ్చలమైనది ఆత్మసంబంధమైన పట్టణము అది మ్రోగుచున్న బూరల ధ్వని లేనిదైయున్నది. అన్నియుగాలలోని పరిశుద్ధులందరు అక్కడ సమావేశమైయుంటారు, మనము వారిని కలుసుకుంటాము. రాజ్యములోనికి ప్రవేశించుచున్నప్పుడు మన పేర్లు ఇప్పుడే పరలోకములోని జాబితాలో వ్రాయబడియుండాలి. ఏ మానవుడు కూడా లెక్కించలేనటువంటి అసంఖ్యాకమైన దేవదూతలచే మనము దీవించబడియుందుము: "అనేక దూతల స్వరము నేను వింటిని వాటి లెక్క కోట్ల కొలదిగా ఉండెను ..." (ప్రకటన 5:11).

మన పేర్లు ఏ విధముగా వ్రాయబడి యుంటాయి? మనము చూడలేనటువంటి ఆ దేవునిని చూడడానికి ఏ విధముగా ఆయన ఎదుటకు రాగలుగుతాము? మనము యేసు నొద్దకు వచ్చియున్నాము, మరియు ఆయన ఇప్పుడు మనతో ఉన్నాడు; కాని ఇది విశ్వాసమునకు సంబంధించిన విషయమైయున్నది. ఆయన యొక్క సాన్నిహిత్యము బైబిలులో వివరించబడియున్నది, మరియు మనము దానిని తప్పకుండా నమ్మాలి. మనము అజ్ఞానపు అంధకారములో కాదు గాని వెలుగులో జీవిస్తున్నాము. దేవుని గురించి మరియు ఏదైతే యేసు ద్వారా తెలియపరచబడియున్నదో ఆయనను గురించి తెలుసుకొనవలసినదంతా మనము తెలుసుకొనగలిగియుండాలి.

మనము క్రీస్తునొద్దకు వచ్చియున్నాము, ఆయన శరీరములోనికి చేర్చబడియున్నాము, అదే సంఘము పరలోక సంబంధమైన రాజ్యమైయున్నది, అందుచేత ఇదంతయు వాస్తవమైయున్నది. విశ్వాసము చేత, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట వలన మనము దేవుని బిడ్డలమైనప్పుడు ఇది జరిగియున్నది (గలతీయులకు 3:26, 27).

**పరలోకములో పేర్లు వ్రాయబడియున్నవి (12:23)**

పరలోకములో ఎవరి పేర్లైతే వ్రాయబడియున్నాయో వారిలో కొంతమంది పేర్లైన పౌలుకు తెలియును (ఫిలిప్పీయులకు 4:3). ఆ జీవగ్రంతములోని వారి పేర్లు అతడు చదివి ఉంటాడా? బహుశా 2 కొరింథీయులకు 12:1-4లోని వివరించబడియున్న దర్శనములో చూసియుండవచ్చునా? లేక సాధారణముగా విశ్వాసులైన యువోదియా, సుంటుకే, మరియు క్లెమెంట్ వంటి వారి యొక్క జీవిత సుగుణాలను ఎరిగిన దానినిబట్టి ఆ విధముగా చెప్పగలిగి ఉంటాడా? ఎందుచేతనంటే అతడు వారి జీవిత నడవడికను ఎరిగియున్నాడు, మరియు వారి నిత్యత్వపు గమ్యాన్ని గురించిన నిశ్చయతను అతడు కలిగియున్నాడు. "ఎంత ఆశ్చర్యము, నీయొక్క పేరు పరలోకములో వ్రాయబడియున్నది" అని పౌలు చెప్పడము వినడానికి ఎంత ఆనందకరముగా ఉంటుందో కదా! మనకు అట్టి విధమైన హామీని యివ్వలేదు, కాని మనము సువార్తకు విధేయులమైయున్నట్లయితే (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38) "నిత్య జీవాన్ని పొందియున్నామనే" నిశ్చయతను కలిగియున్నాము (1 యోహాను 5:13) మరియు విశ్వాసముతో ఒక పరిశుద్ధమైన జీవితమును అనుదినము గడపడానికి ప్రయత్నించుచున్నాము.

## దీనికి భిన్నముగా: క్రైస్తవుల కొరకైన ఒక ఉత్సవము (12:22-24)

క్రొత్త నిబంధన భయాన్ని తొలగిస్తుంది మరియు ఆనందాన్ని కలిగిస్తుంది. ఎందుచేత? ఎందుచేతనంటే, క్రైస్తవులు భయము మరియు సీనాయి సంబంధమైన ఆందోళననుండి విమోచింపబడియున్నారు:

> శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను (రోమీయులకు 8:3-4).

మేము ఒక పర్వతమునకు *వచ్చియుండలేదు* అనేది పాపాబానిసత్వనికి ప్రాతినిధ్యం వహిస్తుంది (గలతీయులకు 4:21-26). దీనికి భిన్నముగా, మనము సీయోను పర్వతమునకు *వచ్చియున్నాము,* అది జీవముగల దేవుని యొక్క స్వతంత్ర్యతగల పట్టణము అనేది పరలోక సంబంధమైన యెరూషలేముయైయున్నది. పరలోకములో ఎవరి పేర్లు అయితే వ్రాయబడియున్నవో వారి యొక్క జ్యేష్ఠుల సంఘమునకు, అసంఖ్యాకమైన సహాయము చేయు దూతల సమూహమునకు *వచ్చియున్నాము.* ఆయన యొక్క ఆహ్వానమునకు విధేయులమైన వారముగా యేసునొద్దకు *వచ్చియున్నాము* (మత్తయి 11:28-30; ప్రకటన 22:17). ఆయనయందు పాపపు శిక్షనుండి మరియు దాని పర్యవసానమునుండి విడుదల పొంది విశ్రాంతి అనుభవించుటకు మన గొప్ప న్యాయాధిపతియైన దేవుని యొద్దకు వచ్చుచున్నాము. సంఘములో అన్ని యుగాలకు చెందియున్న ఆత్మల వ్యక్తులతో అనగా ఎవరైతే గొర్రెపిల్ల రక్తముతో పరిపూర్ణులుగా చేయబడియున్నారో వారితో మనము కలసి ఉంటున్నాము (ప్రకటన 7:13, 14). “నీవు క్షమించబడియున్నవు ఇప్పుడు నీ కొరకు నా రక్తము ప్రాయశ్చితార్థమైన బలిగా అర్పించబడినది, అందుచేత నీవు పరిపూర్ణుడుగా చేయబడియున్నావు,” అని ఆ రక్తము కేక వేయుచున్నది.

మనము సంఘమునందున్న దీవెనలన్నిటిని మనము గ్రహించగలిగి యున్నట్లయితే, ప్రతిరోజు ఒక సంతోషకరమైన దినముగా ఉండగలదు. మనము “పరలోక సంబంధమైన పట్టణమునకు” వచ్చియున్నప్పటికిని, ఈ దీవెనలన్నీయు భవిష్యత్తులో మాత్రమే పొందుకుంటాము అని కొందరు చెప్పుచున్నారు. ఏమైనప్పటికిని “*నీవు వచ్చియున్నావు* ...” (వచనము 22; నొక్కి చెప్పినది చేర్చబడియున్నది) అని హెబ్రీ రచయిత చెప్పియున్నాడు. భూమిమీద దేహములో నీవు ఉండగనే, మనము పరలోకములోని మన పౌరత్వమును కలిగియున్నాము (ఫిలిప్పీయులకు 3:20). మనము మన రక్షకుని కొరకు, ఆయన ప్రత్యక్షత కొరకు ఆత్రుతగా ఎదురు చూస్తూ ఉన్నాము, కాని ఇప్పుడు ఆ మహిమ యొక్క క్షణిక దృష్టిని కలిగియున్నాము.

## మాట్లాడుచున్న ఆయనను తిరస్కరింపవద్దు (12:25)

దేవుడు పాత నిబంధన కాలములో మాట్లాడియున్నాడు; అయినను క్రొత్త నిబంధన కాలములో అనగా దినముల అంతములో ఆయన కుమారుని ద్వారా అంతకంటే శక్తివంతముగా మాట్లాడియున్నాడు (1:1, 2). క్రొత్త నిబంధన యిచ్చిన దేవుడే పాత

నిబంధనకు దేవుడైయున్నాడు, కాని ఆయన నానా విధములుగా మాట్లాడియున్నాడు. ఈ వాఙ్మూలము ఒక కేంద్ర బిందువైయుండి, హెబ్రీయులలో ఒక కీలకమైన ఆలోచన (బోధ) యైయున్నది. దేవునినుండి వచ్చిన ఒక్క మాటను కూడా మనము నిర్లక్ష్యము చేయకూడదు. 12:25లో మాట్లాడుచున్న వ్యక్తి గుర్తించబడి ఉండనప్పటికిని, అది, తనంతట తానే స్పష్టముగా దేవుడైయున్నాడు. మనము నిర్లక్ష్యము చేసి లేక ఆయన మాటను వినడానికి తిరస్కరించినట్లయితే, మనము తీవ్రమైన పర్యవసానములను అనుభవించవలసి వస్తుంది. ఆయనచే ప్రేరేపితులైన జనులు మాట్లాడిన మాటలు మరియు మొదటి శతాబ్దములో వ్రాసిన మాటల ద్వారా పరలోకమునుండి ఆయన మనలను హెచ్చరిస్తున్నాడు. హెబ్రీ పత్రిక దేవుని యొద్దనుండి వచ్చిన అట్టి సందేశమైయుంది; దాని మూలమును అధికారమును మరియు బోధను తిరస్కరిస్తూ ఉన్నారో వారు నిత్య శిక్షను ఎదుర్కొనవలసినవారైయున్నారు.

"మనము ఏలాగు తప్పించుకొనగలము ... ?" అని 2:3లో ఒక ప్రశ్న అడగబడినది. ఇక్కడ సమాధానము ఇవ్వబడియున్నది: "భూమీమీద ఉండి బుద్ధిచెప్పినవానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనక పోయినయెడల, పరలోకము నుండి బుద్ధిచెప్పుచునవానిని మనము తప్పించుకొనక పోవుట మరి నిశ్చయము గదా" (12:25). దేవుని అధికారమును తిరస్కరించువారికి, తప్పించుకొను మార్గము లేదు – వారు నశించిపోతారు.

సీనాయి పర్వతము దగ్గర మాట్లాడిన భయము కలిగించెడు మాటలు, రెండవ రాకడలో పూర్ణ శక్తితో ప్రకటించబడతాయి, అదేమిటంటే "సమయము ఇంకా లేదు!" ప్రభువు మాట సర్వ భూమీని వణికించునట్టి శక్తి కలిగినదైయుంటుంది (వచనములు 26–28). భవిష్యత్తు తీర్పునకు సంబంధించిన హెచ్చరికలు జారీ చేయబడియున్నాయి (9:27), విశ్వాస భ్రష్టత్వమంతటికి సంబంధించిన భయంకరమైన ఫలితాలు (6:4–6; 10:26–29), మరియు "చలించెడి లోకము" యొక్క అంతము వచ్చును. అప్పుడు దృశ్యమైన ప్రపంచము మొత్తము నాశనమగును (2 పేతురు 3:5–7, 10–13). ఆయన నిత్య రాజ్యములో మనము పాలి భాగస్తులమైయున్నాము, అది ఎన్నటికిని కంపనము వలన తొలగించబడదు అందునుబట్టి దేవునికి స్తోత్రము కలుగును గాక (12:28).

**మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు (12:28, 29)**

దేవుని సరియగు విధానములో ఆరాధించడానికి మూడు లక్షణముల ప్రమాణము: (1) అది అంగీకార యోగ్యమైన విధానములో దేవునికి సమర్పించాలి. (2) భక్తిపూర్వకమైన గౌరవముతో అది సమర్పించాలి, మరియు (3) "దహించు అగ్ని" యైయున్న దేవునికి భక్తిపూర్వకముగా భయముతో అర్పణ చేయాలి. ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమైనదిగా ఉండునట్లు విధానములో మన హృదయములలో దేవుని ఔనత్యాన్ని అంగీకరించాలి. ఆయనను అర్థము చేసుకొని సరియైన రీతిలో ఆరాధించడానికి మనము మార్పు లేని ఆయన గుణశీలమును గుర్తించవలసియున్నది: ఆయన నీతిమంతుడును పాపమునకు శిక్ష విధించువాడునైయున్నాడు.

నిరంతరము మనకు అందుబాటులో ఉన్న దేవుని యొక్క కృపను గూర్చిన బోధను వినుటయందు మనము ఆనందించువారమైయుండాలి, కాని దహించు నరకాగ్ని గూర్చిన బోధకుల ఉపదేశమును మనము తిరస్కరించుచున్నాము. అటువంటి ఉపదేశము

కలతపరిచేదిగాను, అగౌరవమైనదిగాను, అనాగరికమైనదిగాను మరియు అజ్ఞాన యుగానికి చెందినదిగాను కొందరు తలంచుచున్నారు. హేయమైన శిక్ష నిత్యశిక్ష కాదని ఈనాడు కూడా కొందరు చెప్పుచున్నారు.

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలోని ఈ పాఠానికి సంబంధించిన రూప చిత్ర నమూన అగ్నిగంధకములతో కూడియున్న నిత్యాగ్నినుండి మనలను తప్పించడానికి మనలను కార్యోన్ముఖులను చేయడానికి మన హృదయాలను రేకెత్తిస్తూ ఉన్నది. బహుశ పాపులను భయపెట్టి విధేయతలోనికి నడిపించడానికి, తీర్పును గురించి మరియు నరకాగ్నిని గురించి మాట్లాడుట తగదా? అది వాస్తవమైతే, హెబ్రీయుల సువార్తికునికి దానిని గురించి తెలియదు. "నాశనము చేయు అగ్ని" (TEV) అనే మాటల సముదాయములో, "ఇక్కడగా గాని లేక 10:27లో గాని 'పవిత్రపర్చుటకు' లేక 'శుద్ధికరించుటకు' అగ్ని ఒక సాధనమని తెలియజేయుట లేదు."[61] అది నరక శిక్షకు మరియు దుష్టులైన ఆత్మలకు సంబంధించిన నిత్యశిక్షణను గురించిన వాజ్ఞ్మాలమైయుంది (చూడు ప్రకటన 14:11; 20:10; 21:8).

---

సూచనలు

[1]The figure of a race is used in both the Old and the New Testaments; but it is more often seen in the New Testament, particularly in the writings of Paul. (See Ps. 119:32; 1 Cor. 9:24; Phil. 3:14; Gal. 5:7; 2 Tim. 4:7.) [2]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 347. [3]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 391. Secular writers sometimes used *martus* in the sense of "eyewitness" or "spectator." (One example is seen in Josephus *Wars* 6.2.5.) [4]Ibid., 391. [5]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 519. [6]Neil R. Lightfoot, *Everyone's Guide to Hebrews* (Grand Rapids, Mich.: Baker Books, 2002), 160. The marathon was not a common race in ancient times, yet endurance was a vital factor since a stadium race might be as long as three miles. (Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 [New York: Doubleday, 2001], 522–23.) [7]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 342. [8]Bruce, 349. A similar discussion appears in Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 228. [9]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 135. [10]In Rome a prominent citizen would sit midway along the course on a platform so that the runners could look up to him.

[11]Kenneth Samuel Wuest, *Hebrews in the Greek New Testament for the English Reader* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1947), 214. It could mean "relying on someone in authority" (Koester, 523). [12]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 230. [13]"Pioneer" (RSV; NRSV; ISV) is a somewhat better interpretation than "author" (NASB; KJV; NIV). [14]Bruce, 352, 355. [15]Ibid., 352. [16]Cicero called crucifixion the "tree of shame" (Cicero *Defense of Rabirius* 4.13; quoted in Koester, 524). [17]This word is not found elsewhere in the New Testament. [18]Moses Stuart, *A Commentary on the Epistle to the Hebrews* (London: William Tegg & Co., 1856), 505. [19]Lightfoot, *Jesus Christ Today*, 230. [20]See 2 Cor. 11:25. An account of James'

stoning is given in Josephus *Antiquities* 20.9.1. If the readers were still involved in Judaism in some way, they would not likely have been persecuted previously.

[21]Wuest, 217. [22]Koester said that *paideuō* is not only the process of instruction but also the goal of being educated. He added that "reproof was commonly verbal correction, not physical punishment" (see Mt. 18:15; 1 Cor. 14:24; Tit. 1:9), although "scourges" (v. 6) "refers broadly to physical punishment" (Koester, 527–28). [23]This idea is expressed in 2 Maccabees 6:12, 14–16. [24]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 253. [25]Koester, 528. [26]C. S. Lewis, *The Problem of Pain* (Oxford: N.p., 1940; reprint, New York: Macmillan Publishing Co., 1962), 93. [27]Albert Barnes, *Notes on the New Testament: Hebrews to Jude* (London: Blackie & Son, 1884–85; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1985), 300. [28]Dionysius of Halicarnassus *Roman Antiquities* 2.26.2. [29]Arthur W. Pink, *An Exposition of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 930; Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 749. [30]Guthrie, 253.

[31]G. H. Lang, *The Epistle to the Hebrews: A Practical Treatise for Plain and Serious Readers* (London: Paternoster Press, 1951), 239. [32]The NIV has this phrasing in quotation marks, while the NASB does not. [33]Lightfoot, *Jesus Christ Today*, 234. [34]Stedman, 141. [35]Guthrie, 257. [36]Barnes, 301. [37]Koester, 541. [38]Stuart, 510. [39]Bruce, 365. [40]Hughes, 539.

[41]Barnes, 303–4. [42]Bruce, 368. [43]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 171. [44]The noun form of this word (*prosēlutos*) is used in Matthew 23:15. This term is related to *proserchomai*, meaning "to go near to, consent to, or approach." [45]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 392. [46]Ps. 20:2; 74:2, 3; 78:68, 69: 132:13, 14; 135:21. [47]This word is plural. The singular form of "firstborn" in Romans 8:29 refers to Christ. [48]Bruce, 376. [49]According to Donald Guthrie, nothing in the context demands this interpretation, although it fits well since "general assembly . . . enrolled in heaven" implies all the saved. (Guthrie, 263.) [50]Examples are seen in *Enoch* 22:9; 41:8.

[51]The passage quoted was already considered messianic by Jewish writers. (Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* [Moberly, Mo.: Scripture Exposition Books, 1992], 231, n. 61.) Evidence from rabbinical sources is given in Leon Morris, "Hebrews," in *The Expositor's Bible Commentary*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1981), 12:145. [52]Isaiah 13 refers to the fall of Babylon but may also represent the end of any great power. [53]Reese, 231. [54]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 472. [55]The NIV has this phrase in quotation marks, while the NASB does not. [56]Bruce, 385. [57]Thomas G. Long, *Hebrews*, Interpretation (Louisville: John Knox Press, 1997), 131. [58]Adapted from James Burton Coffman, *Commentary on Hebrews* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1971), 293. [59]In 1 Peter 1:14, 15, Peter quoted from Leviticus 11:44, 45; 19:2; 20:7. [60]Coffman, 300.

[61]Paul Ellingworth and Eugene Albert Nida, *A Translator's Handbook on the Epistle to the Hebrews*, Helps for Translators (New York: United Bible Societies, 1983), 318.